జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php


MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా)
సహకారంతో బహుజన
రాజ్యాధికారం సాధిద్దాం
శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్
ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

సంపుటి 15 సంచిక 106 విశాఖపట్నం | శుక్రవారం 23 డిసెంబరు 2022 | 8 పేజీలు | వెల : 5.00

## కరోనా కొత్త వేరియంట్ పై...

# పోరుకు సిద్ధమైన సర్కార్

అమరావతి: కరోనా కొత్త వేరియెంట్ పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అలర్ట్ అయింది. అన్ని జాగ్రత్తలతో ముందస్తు ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 29 ఆర్టీపీసీఆర్ ల్యాబ్ లలో పరీక్షలు చేసేందుకు నిర్ణయించింది. అంతే కాకుండా విజయవాడలో జినోమ్ సెక్వెన్సింగ్ టెస్ట్ కు ఏర్పాట్లు చేసింది. ప్రతి వైఎస్సార్ విలేజ్ క్లినిక్ లో 10 ర్యాపిడ్ టెస్ట్ కిట్లు అందుబాటులో ఉంచనుంది. అన్ని జిల్లాల్లో కలిపి 34,763 ఆక్సిజన్ బెడ్లు, 8594 ఐసీయూ బెడ్లు, 12,292 సాధారణ బెడ్లను అరేంజ్ చేసింది. పెడియాట్రిక్ ఐసీయూ, ఆక్సిజన్ బెడ్లు కూడా సిద్ధం చేసింది. ఎలాంటి పరిస్థితి అయినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండేలా ముందస్తు జాగ్రత్తలు చేపట్టింది. గత 50 రోజుల్లో 30 వేల శ్యాంపిల్స్ లో 130 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. మరోవైపు.. లోక్‌సభలో



కేంద్రమంత్రి మాండవీయ కీలక ప్రకటన చేశారు. కొత్త వేరియంట్ బీఎఫ్ - 7పై అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. రద్దీ ప్రాంతాల్లో ప్రతీ ఒక్కరూ మాస్క్ కచ్చితంగా వాడేలా రాష్ట్రాలు చర్యలు తీసుకోవాలన్నారు. చాలా దేశాల్లో కేసులు పెరిగిపోతున్నాయి. ఈ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. కరోనా రక్కసి ఇప్పుడు మరోసారి భారత్‌లోనూ పంజా విసురుతోంది. గుజరాత్‌లో రెండు, ఒడిశాలో రెండు కొత్త కరోనా వేరియంట్ ఒమిక్రాన్ బీఎఫ్-7 కేసులు గుర్తించారు. చైనా ప్రకంపనలతో భారత్‌లో హై ఎలర్ట్ ప్రకటించారు. భారత వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ప్రజలు మాస్కులు ధరించాలనీ, బూస్టర్ డోసు వేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణ వైద్యారోగ్య శాఖ కూడా ముందస్తు చర్యలు చేపట్టింది. బీఎఫ్ - 7 వైరస్ బారిన పడిన వారిలో శ్వాసకోశ ఇన్ఫెక్షన్, జ్వరం, దగ్గు, అలసట, గొంతు నొప్పి, కండరాల నొప్పి, మొదలైన లక్షణాలు కనిపిస్తాయి. కాబట్టి ఈ వ్యాధి సోకకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి. రద్దీగా ఉండే ప్రాంతాల్లో మాస్కులు తప్పక ధరించాలి. అందరూ బూస్టర్ డోసులు తీసుకోవాలి. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. సరైన పరిశుభ్రతను పాటించాలి. బలమైన ఆహారం తీసుకోవాలి.

# సభల పేరిట కోట్లలో ఖర్చు

### ఆ పార్టీలు అదికారంలోకీ వస్తే ప్రజలనుంచి వసూలు చేస్తారు.

### ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డా. కె. శివభాగ్యారావు



బ్యూరో రిపోర్టర్ హైదరాబాద్, డిసెంబర్ 22, ప్రజాపాలన: సామాన్య ప్రజలకు ఆదునిక టెక్నాలజీ అందివచ్చిన నేపథ్యంలో దీనిని ఉపయోగించుకోక బహిరంగ సభలు, ప్రజా గర్జనల పేరిట రాజకీయ పార్టీలు కోట్లాది రూపాయలను ఖర్చుచేస్తున్నాయని ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డా.కె.శివభాగ్యారావు ఐఆర్ఎస్, విఆర్ఎస్ పేర్కొన్నారు. గురువారం ప్రజాపాలన తో మాట్లాడారు. ఇలా దుబారా గా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి వారు అధికారంలోకి వస్తే ఆ డబ్బులను మళ్లీ ఆయా పార్టీలు ప్రజలనుండే రికవరీ చేసేందుకు ప్రయత్నం చేస్తాయని ఆయన తెలిపారు. లక్షల మందిని సభలకు



జనసమీకరణ చేసే క్రమంలో వారి పనిగంటలను ఉత్పత్తి సామర్థ్యాలను పార్టీల నాయకులు వృధా చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. అదేవిధంగా వీటితో పాటూ వాహనాలకు పెట్రోలు డీజిల్ కై లక్షలాది రూపాయలను ఖర్చుచేస్తున్నారని అన్నారు. బహిరంగ సభలు, గర్జన సభలు దేశానికి నష్టమా లేదా లాభమా కూడా ఆలోచించాలని తెలిపారు. ఒకప్పుడు దేశంలో మీడియా అంతగా లేదని , ఇపుడు టెక్నాలజీ రాకతో మీడియా మరింత చేరువైందని అన్నారు. సోషల్ మీడియా ద్వారా ఆయా పార్టీలు తమ ఆశయాలను సిద్దాంతాలను ఎవరూ ప్రచారం చేసుకోకుండా సభల నిర్వహణ ఎంతవరకూ సమంజసమని శివభాగ్యారావు ప్రశ్నించారు. ఇన్ని వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రజలను మీటింగ్ లకు తరలించడం సబబు కాదని ఆయన అభిప్రాయ పడ్డారు. దేశానికి అందులోని ప్రజలకు ఏమాత్రం నష్టం జరగని రీతిలో ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియాలతో పాటుగా సోషల్ మీడియా లలో పార్టీలు తమ ప్రచారాలను నిర్వహించుకోవాలని హితవు పలికారు.



### ఢిల్లీలో బీఎఫ్-7 వేరియంట్ కరోనా కేసులు: అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ: చైనాతోపాటు పలు దేశాల్లో కరోనా వైరస్ విజృంభిస్తున్నదని, బీఎఫ్-7 ఒమిక్రాన్ వేరియంట్ ప్రమాదకర స్థాయిలో విస్తరిస్తున్నదని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చెప్పారు. అయితే, ఢిల్లీలో బీఎఫ్-7 ఒమిక్రాన్ వేరియంట్ కేసు ఒక్కటి కూడా లేదన్నారు. కాబట్టి ఢిల్లీ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రస్తుతం తమ దగ్గర బీఎఫ్-7 వేరియంట్ కరోనా కేసులు నమోదవుతున్నాయని, తాము జీనోమ్ సీక్వెన్సింగ్ నిర్వహిస్తున్నామని కేజ్రీవాల్ చెప్పారు. ఒకవేళ మహమ్మారి విస్తరించినా ఢిల్లీలో ఇప్పటికే 8 వేల కరోనా బెడ్‌లు అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే మరో 36 వేల బెడ్లను అందుబాటులోకి తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన వెల్లడించారు.

## కాపుల రిజర్వేషన్లపై...

# కేంద్రం క్లారిటీ..

### ఓబీసీ రిజర్వేషన్లలో రాష్ట్రాలకు అధికారం ఉందని స్పష్టత..




ఢిల్లీ: ఉభయ తెలుగురాష్ట్రాల్లో గత కొంత కాలంగా రిజర్వేషన్ల అంశంపై తీవ్ర చర్చనడుస్తోంది. ఏపీ కాపు రిజర్వేషన్లు, తెలంగాణలో గిరిజనులకు రిజర్వేషన్ల శాతం పెంచడం ఇలా రిజర్వేషన్లకు సంబంధించి తీవ్ర చర్చ సాగుతోంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో గత తెలుగుదేశం ప్రభుత్వం కాపులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన చట్టంపై కేంద్రప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. పార్లమెంట్ వేదికగా కాపుల రిజర్వేషన్ బిల్లుపై కేంద్రప్రభుత్వం క్లారిటీ ఇస్తూ.. కాపులకు రిజర్వేషన్లు కల్పించే అవకాశం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని తెలిపింది. దీంతో పాటు %దీజ% రిజర్వేషన్లు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి కూడా అవసరం లేదని స్పష్టం చేసింది. కాపులు, బీసీల రిజర్వేషన్లపై రాజ్యసభలో బీజేపీ సభ్యులు జీవీఎల్.నరసింహారావు వేసిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. అంతేకాదు జీవీఎల్ ప్రశ్నకు కేంద్ర సామాజిక న్యాయ శాఖ సహాయ మంత్రి ప్రతిమా భూమిక్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల ప్రవేశాల్లో ఏ కులానికైనా ఓబీసీ రిజర్వేషన్లు కల్పించడానికి రాష్ట్రానికి అధికారం ఉందని కేంద్రం వివరించింది. ఓబీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్ర జాబితాకు సంబంధించినది అని.. 2019లో కాపులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ చేసిన చట్టం చట్టబద్ధమైనదే అని తెలిపింది. భారత రాజ్యాంగ 103వ సవరణ చట్టం 2019 ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు ఓబీసీ వర్గాలకు గరిష్టంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించవచ్చని తెలిపింది. 2021లో చేసిన 105వ రాజ్యాంగ సవరణ ప్రకారం సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సొంత జాబితాను తయారు చేసుకోవచ్చని సూచించింది. కాపులకు బీసీ రిజర్వేషన్లు ఇచ్చే అధికారం లేదని తెలిసి కూడా వైసీపీ, టీడీపీ కాపులను దశాబ్దాలుగా మోసం చేస్తున్నాయని బీజేపీ ఎంపీ జీవీఎల్.నరసింహారావు పేర్కొన్నారు.

# ఆంధ్ర-తమిళనాడు సరిహద్దులో చీకటి వ్యాపారం..

ఆంధ్ర-తమిళనాడు సరిహద్దులో పేకాట క్లబ్ ఆగడాలు హద్దు మీరుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో పేకాటపై నిషేధం విధించడంతో పక్క రాష్ట్రాలకు పేకాటరాయుళ్లు వలస బాట పడుతున్నారు. తిరువళ్లూరు జిల్లా ఎగుమధురలో పేకాట క్లబ్ ఏర్పాటు చేశారు ఏపీకి చెందిన వ్యక్తులు. ఏపీలో అనుమతులు లేకపోవడంతో సరిహద్దుల్లో ఈ క్లబ్ ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. తమకు అధికార పార్టీకి చెందిన ముఖ్య నేతల సపోర్ట్ ఉందంటున్న నిర్వాహకులు.. తిరుపతి జిల్లా శ్రీసిటీకి సమీపంలో క్లబ్ నిర్వహిస్తున్నారు. విజయవాడ గుంటూరు నుంచి సైతం నెల్లూరు మీదుగా తమిళనాడుకు చేరుకుంటున్నారు పేకాట రాయుళ్లు. ఇక్కడ పేకాట క్లబ్‌లను ఏర్పాటు చేసిన నిర్వాహకులు రోజు కోట్లల్లో వ్యాపారం చేస్తున్నారు. నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో సమీప గ్రామాల్లో హంగామా నెలకొంది. దీనిపై గ్రామస్తులు నిలదీయడంతో వారిపై దాడులకు తెగబడ్డారు. పేకాట క్లబ్ నిర్వాహకుల ఆగడలపై ఎవరైనా పోలీసులకు సమాచారం ఇస్తే స్థానికుల పైనే దాడికి తెగబడుతున్నారు. శ్రీసిటీ మీదుగా




క్లబ్‌కు వెళుతున్న పేకాట రాయుళ్లు.. సరిహద్దు గ్రామాల్లో హంగామా సృష్టిస్తున్నారు. వీరి ఆగడాలు భరించలేక స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదంటున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందిస్తే కోట్లలో జరుగుతున్న ఈ చీకటి వ్యాపారానికి తెర దించాలంటున్నారు.

మాస్టర్ కీ TV
అసెంబ్లీ నియోజకవర్గాల
తెలంగాణ కంటెంట్ ఓనర్స్

భారతదేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా ,కొన్ని వర్గాలు, కొన్ని పార్టీల చేతిలో కీలుబొమ్మగా ఉన్న విషయం విధితమే. దీని వలన , మూడవ ఎస్టేట్స్ అయినటువంటి పార్లమెంట్, ఎగ్జిక్యూటివ్, జ్యూడిషరీ వ్యవస్థలోని తప్పిదాలు ప్రపంచానికి తెలియపరచలేకపోతుంది. మరీ ముఖ్యంగా ఈ దేశం బాగుండాలని కోరుకునే అభ్యుదయవాదులు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, క్రిస్టియన్, ముస్లిం, మైనార్టీలు వారి సమస్యలు ప్రభుత్వాలకు తెలియకపోవడం వలన దేశాభివృద్ధిలో బహుజనులు పాలు పంచుకోలేక పోతున్నారు.

అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన విధంగా
"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు, బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు
అని చెప్పిన దాన్ని స్ఫూర్తిగా తీసుకుని స్నేహ గ్రూప్ ఆచరిస్తుంది.

స్నేహ గ్రూప్ ఆధ్వర్యంలో మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్) ను ,అంబేద్కర్ స్థాపించిన మూక్ నాయక్ పత్రిక 100 సంవత్సరములు ,స్నేహ క్లబ్ 20 సంవత్సరములు సందర్భంగా కేబుల్ ఛానల్ గా ప్రారంభించడం జరిగింది.

బహుజనులు వంద కోట్ల పెట్టుబడి పెట్టి ఛానల్ పెట్టలేరు. కాబట్టి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని 294 అసెంబ్లీ నియోజకవర్గాలలో 294 వ్యక్తులను గాని / సమూహాలను గాని చానల్ ఓనరుగా నియమిస్తూ వారి పెట్టుబడికి నష్టం లేకుండా ,ఆయా నియోజకవర్గాలలో నిజమైన ఓనరుగా హక్కులను ఇస్తున్నాము .

ఈ దిగువ తెలిపిన వ్యక్తులకు /సమూహాలకు నియోజకవర్గ ఓనర్లుగా గా నియమించి హక్కును ఇవ్వడం జరిగింది.

| S.No. | Name of the Content Owner | Contact No. | Name of the Constituency |
|---|---|---|---|
| 1 | N.KOTESHWARA RAO | 9440053858 | MALKAJGIRI ASSEMBLY CONSTITUENCY |
| 2 | G.KENNY BOB | 9490804553 | GOSHAMAHAL ASSEMBLY CONSTITUENCY |
| 3 | B PRABHAKAR | 9347970131 | CHEVELLA ASSEMBLY CONSTITUENCY |
| 4 | AREPALLY RAJENDER | 9440918371 | MANUKONDA ASSEMBLY CONSTITUENCY |
| 5 | N.SATYANARAYANA | 9440956600 | MEDCHAL ASSEMBLY CONSTITUENCY |
| 6 | M.PADMA SARMA | 9440000229 | UPPAL ASSEMBLY CONSTITUENCY |
| 7 | PROF.R.SHYAM SUNDER | 9949979835 | NALAGONDA ASSEMBLY CONSTITUENCY |
| 8 | G.RAMESH | 8332974330 | KOTHAGUDAM ASSEMBLY CONSTITUENCY |
| 9 | KUSUMA BHOGARAJU | 9347350692 | SERLINGAMPALLI ASSEMBLY CONSTITUENCY |
| 10 | G.KENNY BOB | 9490804553 | KARAWAAN ASSEMBLY CONSTITUENCY |

# టిడిపి కార్యకర్తలపై దాడికి పాల్పడటం సిగ్గుచేటు : విభిన్న ప్రతిభావంతుల కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు గద్దె అశోక్



పర్చూరు, డిసెంబర్ 22, ప్రజాపాలన : అధికారం ఉందన్న అహంకారంతో, టిడిపి కార్యకర్తలపై ఉద్దేశపూర్వకంగా వైసిపి గూండాలు దాడి చేయడం సిగ్గుమాలిన చర్య అని, పర్చూరు నియోజకవర్గ విభిన్న ప్రతిభావంతుల కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు గద్దె అశోక్ అన్నారు. పర్చూరు నియోజకవర్గ విభిన్న ప్రతిభా వంతుల కమిటీ సమావేశం, ఏలూరి సాంబశివరావు క్యాంప్ ఆఫీసులో జరిగింది. ఈ కమిటీ ప్రతి నిధులు ముఖ్యంగా అధికార పార్టీ, ప్రతిపక్షాల మీద చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండించారు. మొన్న మాచర్ల లో చేసిన దాడి, నిన్న నరస రావుపేటలో టిడిపి కార్యకర్త అయిన ముస్లిం వ్యక్తిపై దాడిని తీవ్రంగా ఖండించింది. ఈ సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షుడు గద్దె. అశోక్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై, వైసిపి గూండాలు దాడి చేయడం, సిగ్గుమాలిన చర్య అన్నారు. దాడులు చేసిన వారు తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం దారుణమన్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే అని గుర్తుంచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చెన్నుపాటి శ్రీనివాసరావు మరియు వడ్లమూడి వేణుబాబు, తురిమెళ్ళ అశోక చక్రవర్తి, హుస్సేన్, ఇండ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు కుట్టు మిషన్లు, చక్కరిక్షాలు తోపుడు బండ్లు పంపిణీ



చీరాల, డిసెంబర్ 22, ప్రజా పాలన : మరియమ్మపేటలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని, గురువారం 60 మంది నిరుపేదలకు కుట్టు మిషన్లు, చక్కరిక్షాలు, తోపుడు బండ్లు నిత్యవసర సరుకులు వంటివి నాలుగు లక్షల రూపాయల విలువచేసే సరుకులు, స్కూలు యాజమాన్యం అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ జీనా జేవియర్ మాట్లాడు తూ, ప్రతి ఏటా క్రమం తప్పకుండా క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ఈ యొక్క సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ తమతోపాటు, తమ పొరుగు వారిని ప్రేమించాలని, అదే ప్రభువైన ఏసుక్రీస్తు చెప్పిన మాటలని, ఆమె తన సందేశంలో విద్యార్థులకు వివరించారు. కార్యక్రమానికి ముందుగా ఆర్.సి.యం.చర్చి ఫాదర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి,విద్యార్థిని విద్యార్థులకు, దేవుని వాక్య సందే శాలను అందించారు.కార్యక్రమం అనంతరం స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు చక్కని నృత్యాలు ప్రదర్శించారు. క్రీస్తు జననం గురించిన నాటి కను ప్రదర్శించారు.కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఎలాప్రసా, స్కూలు యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

### వికాస్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



ప్రజా పాలన, విస్సన్న పేట ప్రతినిధి: విస్సన్న పేటలోని వికాస్ టెక్నో స్కూల్లో శ్రీనివాన రామానుజన్ 135వ జయంతి సందర్బంగా జాతీయ గణిత దినోత్సవం గురువారం నిర్వహించారు.. ఈ కార్యక్రమం లో గణితం లో మెలుకువలను తెలియజేస్తూ రకరకాల%ష్ట్ర% ఆకృతులను తయారు చేశారు. విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్ లను చూసిన తల్లిదండ్రులు, ఆహుతులు విద్యార్థులను ప్రసంశించారు.. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ గోపి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కృష్ణునిపాలెంలో చిల్డ్రన్ క్రిస్మస్



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 22: మండలంలోని కృష్ణుని పాలెం లోని ఇవాంజెలికల్ హెల్పింగ్ హ్యాండ్ చర్చి ఆవరణలో బుధవారం రాత్రి చిల్డ్రన్ క్రిస్మన్ వేడుకలు ఘనంగా జరిగాయి కృష్ణుని పాలెం, కొత్తూరు, వెంకటాపురం, రామన్నపాలెం, చిన్నూరు గ్రామాలకు చెందిన బాల బాలికలు పాల్గొన్న ఈ చిల్డ్రన్ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా రెవరెండ్ జోహాని హాలో నెన్ పాల్గొని క్రిస్మస్ కేక్ ను కట్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తుకు బాల బాలికలు అంటే ఎంతో ఇష్టమని ఆయనను ఏకాగ్రతతో ధ్యానం చేసి ప్రార్థించిన బాల బాలికలకు అంతా మంచే జరుగుతుందని రెవరెండ్. జుహాని హెూలోనెన్ అన్నారు ఈ సందర్భంగా క్రిస్మస్ వేడుకలకు వచ్చిన బాల బాలికలచే క్రీస్తు గీతాలను ఆలపింప చేశారు ఈ కార్యక్రమం అనంతరం బాల బాలికలకు విందు ఏర్పాటు చేసి వారి అందరికీ క్రిస్మస్ బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో క్రీస్తు సామాజిక కార్యకర్త సుహాసిని హాలోనెన్ గ్రామ ఉపసర్పంచ్ కిషోర్ కుమార్ హాలో నెన్ మాజీ సర్పంచ్ కన్నబాబు తదితరులు పాల్గొన్నారు

# ఎంజీఎం హాస్పిటల్స్ నందు ఉచిత వ్యాక్సిన్ బూస్టర్ డోస్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి : కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యం లో ప్రతి ఒక్కరూ ఆరోగ్య దృష్ట్యా తప్పక బూస్టర్ డోస్ వేసుకోవాలనే ప్రభుత్వ సూచనల మేరకు ఇప్పుడు ఎం జీ ఎం . హాస్పటల్స్ నందు కో వాక్సిన్ బూస్టర్ డోస్ ఉచితం గా వేస్తామని లిడైరెక్టర్ గుడ్లూరు మయూర్‌లి ఒక ప్రకటనలో తెలిపారు. లిహాస్పిటల్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్‌లి మాట్లాడుతూ దాదాపు ఐదు లక్షల విలువ చేసే రెండువేల కోవాక్సిన్ బూస్టర్ డోస్ లను మేము ప్రజలకు ఉచితం గా వేయుటకు సిద్ధంగా ఉన్నామని శ్రీకాళహస్తి మరియు చుట్టు ప్రక్క ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకొనగలరని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం లి7288877300లి ఫోన్ నెంబర్ అందుబాటులో ఉంచామని ప్రతి భారత పౌరుడు ఈ బూస్టర్ డోస్ ని వేయించుకొని కరోనా నిర్మూలనలో భాగస్వాములు కావాలని తెలిపారు. డిసెంబర్ 31 వరకు ఈ అవకాశం అందుబాటులో ఉ ంటుందని తెలిపారు.

# ఇదేంఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న పొత్తూరి



నరసాపురం, డిసెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి) :వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 8వ వార్డులో పార్టీ నేతలతో కలిసి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలపై ప్రజలు అందించిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో గత మూడున్నర ఏళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధి కరువై ప్రజలకు హింస, దౌర్జన్యాలు, దోపిడీలు, అధిక ధరలు మిగిలాయని ఇదేం కర్మ మన రాష్ట్రానికి అని ప్రజలకు వివరించారు. ప్రజా సమస్య పోరాడేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 26 వ బూత్ కన్వీనర్ పెమ్మాడి శశి శ్రీదేవి, యూనిట్ ఇంచార్జ్ పెంద్ర శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లు పెద్దిరాజు, గునిశెట్టి రామకృష్ణ కావాలిపురపు సుబ్బు, సతీష్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రయాణంలో హెల్మెట్ తప్పనిసరి

నరసాపురం, డిసెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం డివిజన్ పరిధిలోని ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో సురక్షితంగా ప్రయాణించేందుకు, రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణ నష్టాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలని సబ్ కలెక్టర్ ఎం సూర్యతేజ ఒక ప్రకటనలో సూచించారు. మోటార్ వాహనాల అమెండ్మెంట్ యాక్ట్ 2019 సెక్షన్ 129 ప్రకారం ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయములో ఇకపై ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని నరసాపురం డివిజన్ పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రతి ఒక్కరూ వారి విధులలో భాగంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని లేనిపక్షంలో మోటారు వాహనాల అమెండ్మెంట్ చట్టం ప్రకారం వారికి అపరాధ రుసుం విధించబడునని సబ్ కలెక్టర్ ఈ ప్రకటనలో హెచ్చరించారు.

# ఆరోగ్యమిత్రల సమస్యలపై ప్రధాన కార్యదర్శికి లేఖ



విజయవాడ: రాష్ట్రవ్యాప్తంగా వైద్య, ఆరోగ్యశాఖలోని ఆరోగ్యశ్రీ పథకంలో దాదాపు 15 సంవత్సరాలుగా ఆరోగ్యమిత్రులు పనిచేస్తున్నారు. వీరిలో అధిక మంది దళిత, గిరిజన బలహీన వర్గాలకు చెందినవారు . ఆరోగ్యశ్రీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయడంలో కీలకభూమిక పోషిస్తున్నారు. రోగి హాస్పటల్ వచ్చినప్పటి నుండి తిరిగి ఇంటికి చేరే వరకు మరియు ఇంటికి వచ్చిన తర్వాత వారి యోగక్షేమాలపై తిరిగి సమాచారం తీసుకునే వరకు ఆరోగ్యమిత్రులు కృషి చేస్తున్నారు. అయినా వారికి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, పదోన్నతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. వీరిలో అత్యధికులు ఎక్కువ దళిత గిరిజన యువతి యువకులు ఉన్నారు . అందరూ డిగ్రీ పీజీ బీఫార్మసీ ఎం ఫార్మసీ బిఎస్ఎన్ఎల్ సింగిల్ , డిగ్రీలు మరియు ఉన్నత విద్యార్హతలు కలవారే. వీరికి సరైన వేతనాలు లేక, కుటుంబ భారం మోయలేక మానసిక వ్యధను వీరు అనుభవిస్తున్నారు. వీరు రాష్ట్ర ప్రభుత్వంలోని గ్రూప్ 3 కేడర్ల ఉద్యోగులతో సమానంగా లేదా అంతకన్నా ఎక్కువగా పనిచేస్తున్నారు. గతంలో 10 కానీ వీరికి చెల్లిస్తున్న వేతనాలు కేవలం రూ.15 వేలు మాత్రమే. గతంలో 8 వ పిఆర్సి కాలంలో వీరికి గ్రూప్ 3 క్యాడర్ కన్నా అధిక వేతనాలు చెల్లించారు. కానీ ప్రస్తుతం క్లాస్ 4 క్యాడర్లతో సమానంగా వేతనాలు చెల్లించడం అన్యాయం. వీరు చేస్తున్న పనులను పరిగణలోకి తీసుకుని వీరికి కనీసం గ్రూప్ 3 క్యాడర్ల కనీస బేసిక్ ను చెల్లించడం సముచితం. లేదా జీఓ 7 ప్రకారం రూ. 21,500 కు వీరి వేతనాలు పెంచమని కోరుతున్నాము. దీనితో పాటు క్రింది సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాము .

1. ఆరోగ్య మిత్రులను క్లాస్ 3 ఉద్యోగులుగా పరిగణించి క్లాస్ 3 ఉద్యోగుల కనీస బేసిక్ ను వేతనంగా చెల్లించాలి. 2. విధి నిర్వహణలో ఉండగా ప్రమాదంలో మరణించిన వారికి రూ. 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి. సహజ మరణానికి రూ.5 లక్షలు చెల్లించాలి. 3. ఆరోగ్యమిత్రులకు టీఏ, డీఏ లు చెల్లించాలి. 4. ప్రమోషన్ సౌకర్యం (గ్రేడ్ 2, గ్రేడ్ 1 తదితర) కల్పించాలి. 5. కారుణ్య నియామకాలు ఇవ్వాలి. 6. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు అమలు చేయాలి. 7. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలి.

# పాల్వంచలో సెమీ క్రిస్మస్ వేడుకలు



భద్రాద్రి జిల్లా పాల్వంచ పట్టణంలో క్రిసోలైట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలో ముఖ్య అతిథిగా హాజరైన పాల్వంచ శాఖ బ్రహ్మకుమారి పద్మజ మాట్లాడుతూ ముందుగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారుమతాలు వేరైనా మార్గాలు వేరైనా చేరాల్సిన గమ్యం ఒక్కటే సర్వమతాలసారాంశం ఒక్కటే అన్నారు,క్రైస్తవులు గాడ్ ఈజ్ లైట్ అని , ముస్లింలు అల్లా నూర్ అని, హిందువులు భగవంతుడు జ్యోతి స్వరూపుడనీ దేవాలయాల్లో దీపాలు వెలిగిస్తారు, సర్వ ఆత్మలకు తండ్రి ఒక్కరే కావునమనమందరం సోదరి సోదరులుగా భావిస్తూ ఆత్మ జ్ఞానాన్ని తెలుసుకోవడం వల్ల జీవితంలో ఎన్నో సమస్యలకు సమాధానం దొరుకుతుంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు పాస్టర్లు రెవరెండ్ శ్రీనివాస్ పాల్ మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలుపుతూ ఏసుక్రీస్తు జన్మదినాన్ని గురించి వివరించారు పాస్టర్ జ్ఞాన్ రాజ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి ప్రిన్స్ పాల్ క్రిసొలైట్ కార్యక్రమం విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు



# అవినీతిని రూపుమాపాలి

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : దేశ ప్రగతికి అవరోదంగా సమాజాని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న అవినీతిని రూపుమాపాల్సిన బాధ్యత విద్యార్థులు, యువత పై ఉందని యాంటీ కరప్షన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా( ఏసీఎఫ్ఎస్ఐ) రాష్ట్ర అధ్యక్షుడు షేక్ రాజిక్ అన్నారు. ఎంజీరోడ్డులోని ఓ హెూటల్లో ఏసీఎఫ్ఎస్ఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న అవినీతి, అక్రమాలను వెలికితీసి వాటి రూపుమాపడానికి కృషి చేస్తున్నామని తెలియజేశారు. ముందుగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. సకాలంలో పని అయ్యిపోతుందని భావించి లంచాలు ఇవ్వడం అనేది అవినీతిని ప్రోత్సహించడమేనన్నారు. వీటికి దూరంగా ఉండాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్దేశించిన కాలపరిమతి లోపు పని పూర్తిచేయాల్సిన బాధ్యత అధికారుల పై ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మనోహర్ మాట్లాడుతూ : రాష్ట్రంలో ,దేశంలో, అవినీతి రూపుమాపేందుకు మా శాయి శక్తుల కృషిచేసి అవినీతి రహిత భారతదేశం గా రూపొందించడానికి అందరం ఏకతాటిపై నడిచి ప్రజలకు ప్రభుత్వ అధికారులు పై నమ్మకం కలిగే రీతిలో తీర్చిదిద్దే దిశగా మేమందరం పయనిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, కార్యదర్శి ఎ. శ్రీకాంత్, విజిలెన్స్ ఛైర్మన్ డాక్టర్ టి. లక్ష్మీవరప్రసాద్, కన్వీనర్ ఎం. సురేష్, సమన్వయకర్త .డి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరెట్‌లో ఘనంగా సెమి క్రిస్మస్ సెలబ్రేషన్స్



ప్రజాపాలన, విజయవాడ ప్రతినిధి : క్రిస్మస్ వేడుకల సందర్భంగా బుధవారం ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ పరిపాలనా విభాగం సిబ్బంది పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో సెమి క్రిస్మన్ వేడుకల ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా మాట్లాడుతూ పోలీసు మరియు పరిపాలనా విభాగ అధికారులు, సిబ్బందికి ముందుగా రాబోయే క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు, పండుగల ఆదర్శాలు, సిద్దాంతాలను అందరూ పాటించాలని, ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు మీరందరితో కలిసి జరుపుకోవడం ఎంతో సంతోషంగా మరియు ఆనందదాయకంగా ఉందని అన్నారు. అనంతరం సెమి క్రిస్మన్ కేకును కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలను తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. విశాల్ గున్ని , రూరల్ డి.సి.పి. డి.మేరీ ప్రశాంతి, అడ్మిన్ డి.సి.పి. మోకా సత్తిబాబు , ట్రాఫిక్ డి.సి.పి. శ్రీనివాస రావు , సి.ఎస్.డబ్ల్యు డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయ రాణి , ఎస్.బి. ఏ.డి.సి.పి. సి.హెచ్. లక్ష్మీపతి , ఏ.ఆర్. ఏ.డి.సి.పి. కె.శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్.పి. శశికాంత్ , ఏ.ఓ. రంగారావు , ఏ.సి.పి.లు, పోలీస్ అధికారుల సంఘం ప్రెసిడెంట్ సోమయ్య మరియు పరిపాలనా విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

### గణితశాస్త్రం పై పట్టు సాధిస్తే, ఉన్నతస్థాయికి చేరుకోవచ్చు: పేరాల ఏఆర్ఎం.హైస్కూల్ హెచ్ఎం బి.సాల్మన్




చీరాల, డిసెంబర్ 22, ప్రజా పాలన : గణిత శాస్త్రం పై పట్టు సాధిస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, గణిత శాస్త్రం నేర్చుకోవడం ద్వారా, తార్కిక ఆలోచనలు పెరిగి, మిగిలిన విషయాలు కూడా, సులభంగా అర్థం చేసుకోవచ్చని, ఆంధ్ర రత్న మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ పేర్కొన్నారు. గురువారం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 135వ జయంతిని పురస్కరించుకొని, పేరాల ఆంధ్రరత్న హైస్కూల్లో గణిత క్లబ్ ఆధ్వర్యంలో, గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, అనంతరం గణితం యొక్క విశిష్టతను, పలువురు ఉపాధ్యాయులు తెలియజేశారు. గణిత ఉపాధ్యా యులు సిహెచ్ వెలుగొండా రెడ్డి , మంత్రి కృష్ణ మోహన్ లను ఈ సందర్భంగా సన్మానించారు. గణితంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి, బహుమతులు అందజేశారు జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తి, కే రాజేంద్ర ప్రసాద్, వై గాంధీ,సుబ్రమణ్య కుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## క్రీస్తు మార్గం అనుసరణీయం



చీరాల, డిసెంబర్ 22, ప్రజా పాలన : క్రీనస్తు మార్గం అనుసరణీయమని,మన తోటి వారితో స్నేహపూర్వకంగా ఉంటూ, పేదలకు చేతనైన సహాయ సహకారాలు అందించాలని , కరుణామయుడు ఏసుప్రభు చూపిన మార్గంలో నడుస్తూ , ప్రేమని అందరికీ పంచాలని, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు.శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఆవరణలో పదో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్యాండిల్ సర్వీస్ , అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి, హాస్పిటల్ సిబ్బందికి చీరల పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ విక్టర్ మోజేష్, జనరల్ మరియు ఫీవర్ స్పెషలిస్ట్ డాక్టర్ తులసీరామ్, ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ ముఖేష్ రెడ్డి , డాక్టర్ తాడివలస కుమార్, జీ. వెంకట నారాయణ ,డాక్టర్ నరేష్, తాడివలస సురేష్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

## రమేష్ రాజు అధ్వర్యంలో నేడు మాగం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం



అయినవిల్లి డిసెంబర్ 22 ప్రజాపాలన ప్రతినిధి.:అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజవర్గం అయినవిల్లి మండలం మాగం గ్రామపంచాయతీ పరిధిలో గల విఆర్ కాలనీ నందు,గురువారం అయినవిల్లి మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీ ఎంపీటీసీ సభ్యులు వేటూరి రమేష్ రాజు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి బీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలు కారణంగా నిత్యము కష్టపడి,కూలి పని చేసుకుని బ్రతికే నిరుపేదలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. తదుపరి ఇదేం కర్మ మన రాష్ట్రానికి! అని ఆయన ఇంటింటా తిరుగుతూ వారి సమస్యలను ఆయన నోట్ చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ, ప్రస్తుత గ్రామ యమ్ పి టి సి సభ్యులు నక్క మహేష్, మాజీ సర్పంచ్ పెట్టా పండు, పార్టీ నాయకులు అత్తిలి రాంబాబు, వర్మ రాజు, మూర్తి రాజు, మరియు బూత్ కన్వీనర్ బంగారు రాజు, మాగం గ్రామ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, తెలుగు రైతు అధ్యక్షులు సూరిబాబు రాజు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత సమర బేరి యాత్రలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పొలమూరు ధర్మపాల్



అమలాపురం డిసెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి.:ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాకినాడ లో తెలుగు దేశం పార్టీ దళిత సమర బేరి యాత్రతెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు బుధవారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పరుగు ధర్మ పాల్, రాష్ట్ర కార్యదర్శి బత్తుల సాయి, అమలాపురం నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈత కోట నాగేశ్వరావు, అమలాపురం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి వంగల పూడి నరసింహామూర్తి , అమలాపురం పట్టణ తెలుగు దేశం పార్టీ ఎస్సీ.సెల్ అధ్యక్షులు కుంచె వెంకన్న బాబు తదితరులు దళిత సమరభేరి యాత్రలో పాల్గొన్నారు.

### వెంకటాచార్య ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం గ్రామస్థాయి సమీక్ష: పాల్గొన్న ఏపీ డి. ఏ పి ఓ లు




అయినవిల్లి డిసెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి.:అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం అయినవిల్లి ఎంపీడీవో వెంకటాచార్య అధ్యక్షతన, అయినవిల్లి ప్రజా పరిషత్ సమావేశ హాలులో బుధవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం గ్రామస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీ డి, ఎం. నాగ ప్రసాద్, ఏపీఓ బి. చంద్రమోహన్, తీసి విజయ రెడ్డి గార్లచేయాత్ర సాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయినవిల్లి ఎంపీడీవో వెంకటాచార్య మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో నూ పనులు కల్పించాలని దానికి తగు అంచనాలు రూపొందించాలని ఎంపీడీవో వెంకటాచార్య గారు సూచించారు. ఈ కార్యక్రమంలో అయినవిల్లి మండల విలేజ్ ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరపు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సిఎం జగన్ పుట్టినరోజు



అయినవిల్లి డిసెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి.:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం కీ"శే" గన్నవరపు సూర్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుమారులు జడ్పిటిసి గన్నవరపు శ్రీనివాస రావు,గన్నవరపు సాయి ప్రసాద్. ఆధ్వర్యంలో బుధవారం ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా పి. గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పేద రోగులకుసూర్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మొదటగా భోజనం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ కార్యక్రమంలో భాగంగా అయినవిల్లి మండలం జడ్పిటిసి సభ్యులు గన్నవరం శ్రీనివాస్ సీఎం జగన్మోహన్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా నిండు నూరేళ్ల ఆయు ఆరోగ్యాలతో ప్రజలకు ప్రజా సంక్షేమ పాలన అందివ్వాలి అని ఆ భగవంతుని ఆశీస్సులు సీఎం జగన్మోహన్ రెడ్డి కు ఎల్లప్పుడుఉండాలని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ కీర్తిక స్వర్జన, మాజీ సర్పంచ్ వాసంశెట్టి తాతాజీ, కె. జగన్నాధపురం సర్పంచ్ మేడిశెట్టి ఉషారాణి శ్రీనివాస్, క్రాప సొసైటీ చైర్మన్ కుడుపూడి రామకృష్ణ, గన్నవరపు సంజయ్ మరియు సంజయ్ యూత్ సభ్యులు, కోట హరి క్రిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు




రావులపాలెం డిసెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి.:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వివిధ సంక్షేమ పథకాల ద్వారా సంక్షేమాంధ్రప్రదేశ్ గా మార్చిన ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని ప్రజలందరూ సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ వేడుకల మాదిరి స్వచ్ఛందంగా జరుపుకుంటున్నారని ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు సందర్భంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం ప్రభుత్వ కళాశాలల మైదానం దగ్గరలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది అని శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి స్వయంగా రక్తదానం చేయగా ఆయనతో పాటూ 56 మంది రక్తాన్ని స్వచ్ఛందంగా దానం చేశారు, అలాగే ఒకేసారి ఎక్కువ మంది రక్తం దానం చేస్తే నిల్వ చేయడం ఇబ్బంది అవుతుంది అని వినూత్నంగా రక్తం అవసరం అయినప్పుడు ఇస్తామని హామీ తీసుకోగా స్పందించిన అభిమానులు సుమారు 645 మంది రక్తం భవిష్యత్తులో అవసరమైనప్పుడు ఇస్తామని హామీ ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన భారీ కేకును చిర్ల జగ్గిరెడ్డి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు కొప్పన శివ మరియు నియోజకవర్గ నాయకులతో కలిసి కట్ చేసి అభిమానులకు, మహిళలకు పంచి శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం ఈ నెల 19 వ తేదీన నియోజకవర్గంలోని 4 మండల కేంద్రాలలో మహిళలకు నిర్వహించిన రంగవల్లులు పోటీలలో ప్రధమ స్థానం సాధించిన 4 గురికి ఎల్సిడి టీవీలు, ద్వితీయ స్థానం సాధించిన 4 గురికి గ్రైండర్లు, తృతీయ స్థానం సాధించిన 4 గురికి మిక్సీలు బహుమతులుగా అందచేశారు అలాగే రంగవల్లులు పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ సుమారు 200 హాండ్ బ్యాగులు అందచేశారు. ఈ సందర్భంగా ఇదేరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న కొత్తపేట నియోజకవర్గ వై.యస్.ఆర్.సి.పి.నాయకులు సోషల్ మీడియా కో కన్వీనర్ గూడపాటి ప్రవీణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ సాంస్కృతిక, సేవా కార్యక్రమాలలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ అలాగే రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన అందరికీ శిబిరాన్ని ఏర్పాటు చేయడానికి సహకరించిన రాజమండ్రి సంజీవని బ్లడ్ బాంక్ వారికి, అమలాపురం ప్రభుత్వ హాస్పిటల్ బ్లడ్ బాంక్ వారికి మరియు ఊబలంక, గోపాలపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యులకు, వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలియచేసారు.

## వేమగిరి నర్సరీ పరిశోధన శాల అభివృద్ధికి సత్వర చర్యలు తీసుకోండి



రాజమహేంద్రవరం రూరల్: ప్రజా పాలన ప్రతినిధి : తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ కడియం మండలం వేమగిరిలో నర్సరీ రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఫ్లోరీ కల్చరల్ ప్రాంతీయ పరిశోధనా సంస్థ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమార్ ను వైసీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ కోరారు. ఈ మేరకు న్యూ ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో ఆయనను కలుసుకుని వినతి పత్రం అందజేశారు. నర్సరీ రైతుల విజ్ఞప్తిపై కేంద్రప్రభుత్వం ఆధీనంలో గల డైరెక్టర్ ఆఫ్ ఫ్లోరీకల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) పూణే వేమగిరిలో ఫ్లోరీకల్చరల్ ప్రాంతీయ పరిశోధనా సంస్థను మంజూరు చేసిందని ఎంపీ భరత్ కు తెలిపారు. ప్రస్తుతం ఈ పరిశోధనా సంస్థలో అయిదుగురు శాస్త్రవేత్తలకు గాను ముగ్గురు మాత్రమే ఉండటంతో అనుకున్నంత మేర పరిశీలనా నివేదికలు త్వరితగతిన రాలేకపోతున్నాయని, కావున మిగిలిన సిబ్బందిని వెంటనే నియమించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ భరత్ కోరారు. అలాగే వేమగిరిలో ప్రాంతీయ పరిశోధనా సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం 10.77 ఎకరాల స్థలాన్ని అందజేసిందని, 2019 జూన్ 21న భవనం శంకుస్థాపన జరిగి, 2021 మే నెలలో ప్రాంతీయ పరిశోధనా సంస్థకు అప్పగించారన్నారు. అయితే పూర్తి స్థాయిలో భవనం నిర్మించవలసిన అవసరం ఉందని ఎంపీ భరత్ కేంద్ర మంత్రికి వివరించారు. ఏపీలోని తూర్పు గోదావరి జిల్లాలో కడియం, ఆత్రేయపురం, ఆలమూరు, మండపేట మండలాల్లో సుమారు 11,500 హెక్టార్లలో నర్సరీలు విస్తరించి ఉన్నాయని, 300 రకాల అలంకార, పుష్ప జాతి మొక్కలను ఇక్కడ ఉత్పత్తి చేస్తుంటారని మంత్రికి ఎంపీ భరత్ వివరించారు. సుమారు వంద సంవత్సరాల నుండి నర్సరీ నిర్వాహకులు తరతరాలుగా ఈ నర్సరీలనే నమ్ముకుని జీవిస్తున్నారని, వీరితోపాటు కూలీలు, కార్మికులు, వ్యాపారులు ఇలా సుమారు 50 వేల మంది ఆధారపడి ఉన్నారన్నారు. వీరందరికీ సంపూర్ణ శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానం అందించాలని నర్సరీ రైతుల కోరిక మేరకు వేమగిరిలో ఫ్లోరీకల్చరల్ ప్రాంతీయ పరిశోధనా సంస్థను కేంద్ర ప్రభుత్వ ఆదేశాలపై ఐసీఏఆర్ (పూణే) ఏర్పాటు చేసిందన్నారు. ఈ పరిశోధనా కార్యాలయ నూతన భవనానికి రూ.4 కోట్లు, అలాగే పూర్తి స్థాయి పరిశోధనలకు కావలసిన సామాగ్రి కొనుగోలుకు రూ.3.14కోట్లు అవసరం అవుతాయని, ఈ నిధులను మంజూరు చేయాలని కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమార్ ను ఎంపీ భరత్ కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు.

## మ్యాథమెటిక్స్ మేధావి శ్రీనివాస్ రామానుజం జన్మదిన వేడుకలు




ముమ్మిడివరం డిసెంబర్ 22 ప్రజాపాలన ప్రతినిధి.జాతీయ గణిత దినోత్సవం డిసెంబర్ 22న దేశవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం మమ్మిడివరం నగర పంచాయతీలో ఉన్న విజ్ఞయార్స్ స్కూల్ నందు గురువారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు పిల్లలు మధ్యలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈ జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా బాల బాలికలు తాము తయారుచేసిన మాథమెటిక్స్ ట్రిక్స్, ఏజిల్స్, ఈగే మేథ్స్ మరియు శ్రీనివాస రామానుజం గారి బయోగ్రఫీని వక్తృత్వ పోటీలు మరియు. క్విజ్ మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ శ్రీమతి కె.విష్ణు ప్రియ మాట్లాడుతూ..మేథ్స్ యొక్క ప్రాముఖ్యత మరియు ప్రతిరోజు మన జీవన శైలిలో ఒక భాగమైన మాథమెటిక్స్ ప్రతి ఒక్కరు శ్రద్ధగా నేర్చుకోవాలని కొత్త నైపుణ్యాలు. కూడా తెలుసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ కే.శ్రీనివాసులుకు జాయింట్ సెక్రెటరీ హెూదా కల్పించిన ప్రభుత్వం



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్. 22.జిల్లా సంయుక్త కలెక్టర్ గా పని చేస్తున్న డాక్టర్ కె.శ్రీనివాసులు కు జాయింట్ సెక్రటరీ హెూదా కల్పిస్తూ ప్రభుత్వం బాపట్ల జిల్లాలో ప్రజలకు ప్రభుత్వం నుంచి రావలసిన లబ్ధిని ప్రజలందరికీ అందే విధంగా తన వంతు తాను కృషి చేసే విధానంలో ప్రజలందరికి ఏ సమస్య ఉన్న ప్రభుత్వానికి చెప్పి వారి సమస్యలను పరిష్కారం చేసి మరెన్నో మంచి కార్యక్రమాలలో పాల్గొని ప్రభుత్వం గుర్తించి,గురువారం ఉత్తర్వులు జారీచేసింది. ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడగానే జేసీ శ్రీనివాసులు మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ కె.విజయ కృష్ణన్ కలెక్టర్ ఛాంబర్ లో కలిశారు. అనంతరం జెసికి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పుష్ప గుచ్చం అందజేసి అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులను పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న జిల్లా కలెక్టర్లు విజయ కృష్ణ.

## ఉదయం 10గంటలు దాటినా తెరుచుకొని మండల పరిషత్ కార్యాలయం తలుపులు






జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి. గండేపల్లి మండలం మండల పరిషత్ కార్యాలయం ఉదయం 10గంటలు దాటినా తలుపులు తెర్వకపోవడం పై వైసీపీ ఎమ్.పి. పి. చల్లగాళ్ల దొరబాబు మండిపడ్డారు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల పరిషత్ కార్యాలయం జరుపుటకు వచ్చినటువంటి గండేపల్లి మండల ఎమ్. పి. పి. చల్లగాళ్ల దొరబాబు 10దాటినా కార్యాలయం తెర్వకపోవడం అధికారులపై మండి పడ్డారు. 10.30వరకు చూసి తాళం బద్దలు కొట్టి కార్యాలయం లోపాలకి వెళ్లారు. ఇటువంటి అధికారులపై తగిన చర్యలు తీసుకుంటారా తీసుకోరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111

Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ప్రజాపాలన

సంపాదకీయం

**శుక్రవారం 23, డిసెంబరు 2022**

## న్యాయం ఒక జీవితకాలం లేటు!

న్యాయవిచారణ నిలిచిపోయి ఏళ్ళూ పూళ్ళూ జైళ్లలో మగ్గుతోన్న ఖైదీలు భారతదేశ జైలు జనాభాలో అత్యధికంగా ఉన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇటీవల సుప్రీంకోర్టులో జరిగిన ఒక కార్యక్రమంలో ఆ కఠోర వాస్తవాన్ని ప్రస్తావించారు. ఆదివాసీల జనాభా గణనీయంగా ఉన్న ఒడిషా, జార?ండ్ జైళ్లలో విచారణలో ఉన్న ఖైదీల గురించి ప్రత్యేకంగా పేర్కొన్నారు.గత పదేళ్లుగా విచారణలో ఉన్న ఖైదీల సంఖ్య నిరంతరం పెరుగుతూ 2021లో రికార్డు స్థాయికి చేరినట్టు అధికారిక గణాంకాలు సూచించాయి. ఆ ఖైదీలలో ఇంచుమించు అందరూ పేదలు, నిరుపేదలు, అణగారిన వర్గాల వారే. ఖైదీగా తమ చట్టబద్ధమైన హక్కును ఉపయోగించుకోలేని నిస్సహాయులు. కోర్టులో ప్రవేశపెట్టిన ముద్దాయిలను జైళ్లలో జుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేయడం, ఆ తరువాత వారిపై విచారణను అలక్ష్యం చేయడం మన న్యాయవ్యవస్థలో సర్వ సాధారణమైపోయింది. విచారణ పర్వం ఎంతకూ ముగియదు. నరక ప్రాయమైన జైలు జీవితం నుంచి బయటపడేందుకు కనీసం బెయిల్కు దరఖాస్తు చేసుకోలేని అభాగ్యగతులు అనేకమంది ఉన్నారు. ఆర్థిక వనరులు కొరవడడంతో పాటు విడుదలై బయటకు వెళ్లితే సామాజిక కళంకాన్ని అనునిత్యం ఎదుర్కోవలసి వస్తుందని భయపడే ఖైదీలు చాలా పెద్ద సంఖ్యలో ఉన్నారు. విచారణలో ఉన్న ఖైదీల ఈ దుర్భర పరిస్థితులు 1970 దశకం తుది సంవత్సరాలలో సుప్రీంకోర్టులో ప్రజాహిత వ్యాజ్యాలు, 1980 దశకం తొలినాళ్లలో 'హూస్సాయినారా ఖాటూన్' (1979లో బిహార్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా హుస్సాయినారా అనే మహిళ ఖైదీ దాఖలు చేసిన పిటీషన్ భారతీయ న్యాయవ్యవస్థలో ఒక విప్లవాత్మక మార్పుకు కారణమయింది. రాజ్య వ్యవస్థ ఎటువంటి పరిస్థితులలోనూ శీఘ్ర విచారణకు ఎటువంటి ఆక్షేపణలు తెలుపకూడదని ఆ పిటీషన్పై తన తీర్పులో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రజాహిత వ్యాజ్యాల మాతృమూర్తిగా హుస్సాయినారా పేరు పొందారు) పిటీషన్ల ద్వారా విశాల సమాజం దృష్టికి వచ్చాయి. నేర శిక్షా స్మృతిలో సవరణలకు, న్యాయవిచారణ పద్ధతులలో మార్పులకు అది దారితీసింది. అయితే, రాష్ట్రపతి వ్యక్తం చేసిన ఆవేదనకు ఆస్కారం లేకుండా చేయాలంటే ప్రస్తుత దుర్భర పరిస్థితులకు అసలు కారణాలు ఏమిటో విశ్లేషించవలసి ఉంది.న్యాయవిచారణా పద్ధతులు, విధానాలలో మౌలిక మార్పులు తీసుకువస్తామని హామీ ఇవ్వడం అధికారానికి వచ్చిన ప్రతీ ప్రభుత్వానికి పరిపాటి. అయితే వాస్తవంలో పురాతన, వలసపాలనా కాల శిక్షా చట్టాలే ఇప్పటికీ రాజ్యమేలుతున్నాయి. 1860 నాటి భారతీయ శిక్షాస్మృతే ఇందుకొక ఉదాహరణ. స్వాతంత్ర్యం అనంతరం తీసుకువచ్చిన చట్టాలు కూడా ఆ దుర్భర పరిస్థితులకు కారణమవుతున్నాయి. సామాజిక, ఆర్థిక సంఘర్షణలు పురిగొల్పిన సామూహిక ప్రవర్తనలను నియంత్రించేందుకు ఈ చట్టాలను రూపొందించారు. వాస్తవానికి ఆ నడవడికలు శిక్షేతర చర్యల ద్వారా అదుపు చేయగలిగేవే అయినా ప్రభుత్వాలు ఆ విషయమై శ్రద్ధ చూపడంలేదు. ప్రస్తుతం భారతీయ శిక్షా స్మృతిని సంస్కరించేందుకు ఉద్దేశించిన ముసాయిదా ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నందున, నేర విచారణ చట్టాలపై వలసపాలన నుంచి సంక్రమించిన వారసత్వాల ప్రభావాలు త్వరలోనే సమసిపోయే అవకాశం ఉన్నది. వ్యక్తులను అరెస్ట్ చేసేందుకు పోలీస్ శాఖకు గల అపరిమిత అధికారాలు కూడా వలసపాలనా కాలం నాటి చట్టాల పర్యవసానమే. స్వతంత్ర భారత పాలకులు కూడా వాటిని యథేచ్ఛగా వాడుకోవడం జరుగుతోంది. 2009, 2010 సంవత్సరాలలో అరెస్ట్ చేసే అధికారాలలో చట్టబద్ధమైన మార్పులు (2014 అర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు వీటిని ఆమోదించింది) తీసుకువచ్చినప్పటికీ ఆ మార్పులు ప్రయోజనకరమైన ఫలితాలను సాధించడంలో విఫలమయ్యాయి. హేతుబద్ధం కాని కారణాలతో అరెస్టు చేయడం ఇంకా అధికమయింది. ఉదాహరణకు 2020లో కొవిడ్ సందర్భంలో చాలా స్వల్ప వ్యవధిలో లాక్డౌన్ ప్రకటించడం జరిగింది. బతుకు తెరువు కోల్పోవడంతో లక్షలాది కార్మికులు కాలి నడకన సుదూర ప్రాంతాలలోని తమ స్వస్థలాలకు తరలిపోసాగారు. రోడ్లపై వెల్లువెత్తిన ఈ అభాగ్యగతులను 'చట్టబద్ధంగా జారీ చేసిన ఆదేశాలను ఉల్లంఘిస్తున్నారనే' (ఐపీసీ సెక్షన్ 188) కారణంతో అరెస్ట్ చేశారు. ఒక్క తమిళనాడులోనే మూడు లక్షల మందికి పైగా వలస కార్మికులను అరెస్ట్ చేసి, జైళ్లు, ఇతర కస్టోడియల్ కేంద్రాలలో నిర్బంధించారు. ఆ నిర్భాగ్య వలసకారుల దుస్థితికి చలించిపోయిన సుప్రీంకోర్టు 2020 జూన్ 9న స్వయంగా విచారణ జరిపి తక్షణమే వారి విడుదలకు ఆదేశించింది.బెయిల్ పొందడం అరెస్టయిన వారి హక్కు. అంటే ఒక వ్యక్తిని అరెస్ట్ చేసేందుకు పోలీసులను పురిగొల్పిన కారణాలపై న్యాయస్థానం విధిగా విచారించి నిజానిజాల నిగ్గు తేల్చవలసి ఉంది. ప్రస్తుతం అమలులో ఉన్న నేర న్యాయవిచారణ విధానం ప్రకారం అరెస్టయిన ప్రతి వ్యక్తీ బెయిల్కు దరఖాస్తు చేసుకోవచ్చుబీ బెయిల్ మంజూరుకు విధించే షరతులను మాత్రం కచ్చితంగా పాటించితీరవలసి ఉంటుంది. చట్టంలో మానవతా దృక్పథం ఉన్నప్పటికీ వాస్తవం అందుకు విరుద్ధంగా ఉంది. చాలా మంది విషయంలో 'బెయిల్ కాకుండా జైలే' ప్రమాణంగా ఉంది. దీంతో పాటు ప్రతీరోజు ఎంతో కొంత మంది అరెస్టవుతుండడంతో విచారణలో ఉన్న ఖైదీలతో జైళ్లు కిక్కిరిసిపోతున్నాయి. 2005లో ఐపీసీ సెక్షన్ 436(1)(బి) ప్రవేశపెట్టారు. 1978లో మోతీరామ్ వెర్సస్ మధ్యప్రదేశ్ కేసులో జామీన్ బెయిల్ బదులుగా వ్యక్తిగత బాండ్ను సుప్రీంకోర్టు గుర్తించింది. అదే తీర్పులో, అరెస్టయిన వ్యక్తులకు ప్రత్యేక బెయిల్ హక్కు ప్రసాదిస్తూ సర్వోన్నత న్యాయ స్థానం ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ ప్రత్యేక బెయిల్ హక్కును న్యాయస్థానాలు ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తుండడంతో పరిస్థితులు జటిలమవుతున్నాయి. బెయిల్ మంజూరు చేయడానికి కింది న్యాయస్థానాలు సంకోచిస్తున్నందువల్లే అరెస్టయిన వ్యక్తులకు బెయిల్ హక్కు సమకూరడం లేదు. పర్యవసానంగా బెయిల్ దరఖాస్తులు అప్పిలేట్ కోర్టుల్లోను, మెట్రో సిటీలలోని ఉన్నత న్యాయస్థానాలలోనూ భారీ సంఖ్యలో ఉండిపోతున్నాయి. సుప్రీం కోర్టులో సైతం అపరిష్కృతంగా ఉన్న బెయిల్ పిటీషన్ల సంఖ్య తక్కువేమీకాదు. కనుకనే ప్రతిరోజూ రెగ్యులర్ కేసుల విచారణ ప్రారంభించే ముందు 13 ధర్మాసనాలూ కనీసం పది బెయిల్ పిటీషన్లను పరిశీలించాలని సుప్రీంకోర్టు గత నెల 17న నిర్ణయం తీసుకున్నది. 1990 దశకం తుది సంవత్సరాలలో 'ఢిల్లీ విశ్వవిద్యాలయ లీగల్ ఎయిడ్ క్లినిక్' సౌజన్యంతో విచారణలో ఉన్న ఖైదీలకు న్యాయసేవలు అందించే అవకాశం మాకు లభించింది. ప్రిజన్ లోక్ అదాలత్ ద్వారా ఖైదీలను త్వరితంగా విడుదల చేయించేందుకు పూనుకున్నాము. న్యాయశాస్త్ర విద్యార్థులు నియమిత రోజుల్లో తీహార్ జైలును సందర్శించి చిల్లర మల్లర నేరాలకు జైలులో మగ్గుతున్న వారి కేసులను స్వచ్ఛందంగా చేపట్టడం జరిగింది. అపరాధాన్ని అంగీకరిస్తే శీఘ్రగతిన, దాదాపుగా తక్షణమే విడుదలయ్యే అవకాశముందని వివరించడంతో, చాలా మంది ఖైదీలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్నారు. ఇలా అపరాధాన్ని అంగీకరింపచేయడం నైతికంగా సబబేనా? కాదని మేము అభిప్రాయపడిన కారణంగా, 'ప్రొబేషన్ ఆఫ్ అఫెండర్స్ ఆక్ట్-1958' కింద ఖైదీలను విడుదలచేయాలని మా బృందం పట్టుబట్టింది.

# న్యాయవ్యవస్థతో పాలకుల చెలగాటం!



ఇటీవలి కాలంలో సుప్రీంకోర్టుకూ ప్రభుత్వానికీ మధ్య ఘర్షణాయుతమైన వాతావరణం పెరుగుతున్నట్లు కనపడుతోంది. ప్రధానంగా ప్రధాన న్యాయమూర్తిగా డివై చంద్రచూడ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రభుత్వం న్యాయవ్యవస్థపై తన విమర్శనాబాణాలు ఉద్దేశపూర్వకంగా ఎక్కుపెట్టడం యాదృచ్ఛికంగా జరుగుతున్నట్లనిపించడం లేదు. ఎప్పుడో 2015లో సుప్రీంకోర్టు న్యాయ నియామకాల కమిషన్ను రద్దు చేస్తే ఇప్పుడు కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?ర్తో సహా అధికారంలో ఉన్న పెద్దలు ఆ విషయం పదే పదే మాట్లాడుతుండడం, ఆర్ఎస్ఎస్ అధికార పత్రిక 'ఆర్గనైజర్'లో కూడా కొలీజియం వ్యవస్థను తీవ్రంగా విమర్శించడం వెనుక ఆంతర్యం ఏమిటో ఊహించాల్సిందే. ఈ కమిషన్ గురించి మాత్రమే కాదు, సుప్రీంకోర్టు సెలవుల గురించి, పెండింగ్ కేసుల గురించి విమర్శిస్తున్నారు. సుప్రీంకోర్టు కొందరికి బెయిల్ ఇవ్వకూడదని, ప్రజాప్రయోజన వ్యాజ్యాలను స్వీకరించకూడదని హితబోధలు చేస్తున్నారు. అంటే కేవలం న్యాయమూర్తుల నియామకం గురించి మాత్రమే కాదు, సుప్రీంకోర్టు పనితీరు పట్ల కూడా ప్రభుత్వం తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు స్పష్టమవుతోంది. ఎన్ని ప్రశ్నించాల్సిన విషయాలున్నప్పటికీ ఈ దేశంలో చెప్పుకోదగిన విధంగా స్వతంత్రంగా వ్యవహరిస్తున్న వ్యవస్థ ముమ్మాటికీ న్యాయవ్యవస్థే. న్యాయవ్యవస్థ స్వతంత్రంగా ఉండాలని, ప్రభుత్వ జోక్యం ఉండరాదని రాజ్యాంగ సభలో బీఆర్ అంబేడ్కర్ కూడా స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నవారు న్యాయవ్యవస్థపై తరచూ దాడులు చేస్తున్నారు. ఏమిటి వారి లక్ష్యం? న్యాయవ్యవస్థను సైతం తమ గుప్పిట్లో ఉంచుకోవాలన్నదే పాలకుల ఉద్దేశమని భావించేవారు చాలా మంది ఉన్నారు. న్యాయమూర్తులను నియమించేందుకు ప్రస్తుత కొలీజియం పద్ధతి కొనసాగించాలా లేదా అన్నది చర్చనీయాంశమే కానీ న్యాయవ్యవస్థలో ఉన్న సకల లోపాలకు కొలీజియం పద్ధతి మాత్రం కారణం కాదు. దేశంలో 5 కోట్ల కేసులు పెండింగ్లో ఉండడానికి కారణం కొలీజియం వ్యవస్థ అని న్యాయశాఖ మంత్రి ఆరోపించారు. విచిత్రమేమంటే గత ఆగస్టు నాటికి సుప్రీంకోర్టులో పెండింగ్లో ఉన్న కేసుల సంఖ్య 71,411 కాగా వివిధ హైకోర్టుల్లో పెండింగ్లో ఉన్న కేసుల సంఖ్య 59,55,907 ఉంటుందని ఇదే న్యాయశాఖ మంత్రి పార్లమెంట్కు ఇచ్చిన సమాధానంలోనే చెప్పారు. జిల్లా, సబార్డినేట్ కోర్టుల్లోనే అన్నిటికన్నా ఎక్కువగా 4.24 కోట్ల కేసులు పెండింగ్లో ఉన్నాయని ఆయన తెలిపారు. వీటిలో ఉత్తరప్రదేశ్లోనే కోటికి పైగా కేసులు పెండింగ్లో ఉన్నాయి. కొలీజియం పద్ధతి ద్వారా న్యాయమూర్తుల నియామకం సుప్రీంకోర్టు, హైకోర్టుల్లోనే జరుగుతుంది కాని క్రింది కోర్టుల్లో కాదు కదా? క్రింది కోర్టుల్లో పేరుకుపోయిన కేసులకు సుప్రీం, హైకోర్టులు ఎలా బాధ్యత వహిస్తాయి? నిజానికి మౌలిక స్థాయిలో న్యాయవ్యవస్థ సరిగా పనిచేయకపోవడానికి, కేసులు పెండింగ్లో పడడానికి ప్రభుత్వాలే కారణం. భారతదేశంలో 70 శాతం ఖైదీల కేసులు విచారణ దశలోనే ఉన్నాయి. వారిలో అత్యధికులు అభాగ్యులు, అణగారిన వర్గాల వారే. ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపైనే కోర్టులకు నిధులు లభించడం, పేలవమైన మౌలిక సదుపాయాలు, తమకు అనుకూలంకాని న్యాయమూర్తుల పేర్లను ఆమోదించకపోవడం వల్లే కేసులు పేరుకుపోతున్నాయని గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమణ పలుసార్లు వాపోయారు. కేసులకు తగ్గట్లు న్యాయమూర్తులను, సిబ్బందిని నియమించడం, కంప్యూటర్ సౌకర్యాలు, శౌచాలయాలు మొదలైన మౌలిక సదుపాయాలతో కొత్త కోర్టులను నిర్మించడం జరగకపోవడానికి బాధ్యత ప్రభుత్వానిది కాదా? కేసులు సుదీర్ఘకాలం కొనసాగడానికి, ఇష్టారాజ్యంగా సాగడానికి సిబిఐ, ఈడీ, ఎన్ఐఏ, పోలీసు వంటి దర్యాప్తు ఏజెన్సీల బాధ్యత ఏమీ లేదా? ఎవరి కనుసన్నలలో, ఎవరికి అనుకూలంగా ఈ ఏజెన్సీలు పనిచేస్తున్నాయి? మీకు సుప్రీంకోర్టుపై కోపం ఉన్నది కదా అని వ్యవస్థీకృత లోపాలకు బాధ్యతను ఉన్నత న్యాయస్థానంపై నెట్టివేయడం సరైనదా?న్యాయనియామక కమిషన్ను పార్లమెంట్ ఉభయ సభలతో పాటు రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించినా సుప్రీంకోర్టు కొట్టి పారేసిందని తరుచూ విమర్శించడంలో అర్థం లేదు. నిజానికి వీపీ సింగ్ హయాంలోనే జాతీయ న్యాయ కమిషన్ను ఏర్పాటు చేసేందుకు సవరణ ప్రవేశపెట్టారు కాని 1991లో లోక్సభ రద్దు కావడంతో ఈ సవరణ ఆమోదం పొందలేకపోయింది. పీవీ హయాంలో మళ్లీ ఈ విషయంపై మల్లగుల్లాలు జరిగాయి. అయితే ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించకుండా న్యాయమూర్తుల నియామకం, బదిలీ విషయంలో నిర్ణయం తీసుకోవడం సరైంది కాదని 1993లో నాటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జెఎస్ వర్మ నేతృత్వంలోని 9మంది సభ్యుల రాజ్యాంగ బెంచ్ ఇచ్చిన తీర్పు తర్వాతే సిజె ఇద్దరు సీనియర్ న్యాయమూర్తులతో సంప్రదించి నిర్ణయాలు తీసుకునే కొలీజియం వ్యవస్థ అమలులోకి వచ్చింది. 1998లో వాజపేయి ప్రభుత్వం ఈ తీర్పును వ్యతిరేకించడంతో రాజ్యాంగబెంచ్ ఈ పద్ధతిలో కొద్ది మార్పులు చేసింది. ఆ తర్వాతి నుంచీ నలుగురు న్యాయమూర్తులు నిర్ణయాలు తీసుకుంటున్నారు. 2014లో సుప్రీంకోర్టు ఈ కమిషన్ను కొట్టి వేసిన తర్వాత ప్రభుత్వమే మౌనం పాటించింది, కనీసం సుప్రీంకోర్టుకు రివ్యూ పిటిషన్ కూడా దాఖలు చేయలేదు. సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలకు అనుగుణంగా మరోసారి చట్టం చేసి కమిషన్ను నియమించేందుకు కూడా ప్రయత్నించలేదు.క్రింది కోర్టుల్లో పలువురు నిష్ణాతులైన న్యాయమూర్తులు మగ్గిపోగా అనర్హులు పలువురు పై మెట్టెక్కేందుకు కొలీజియం వ్యవస్థ అవకాశం కల్పించిందని కిరణ్ రిజిజూనే కాదు, ఆయనకు ముందు న్యాయశాఖ మంత్రిగా ఉన్న రవిశంకర్ ప్రసాద్ కూడా విమర్శించారు. అవినీతిపరులైనవారు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు కాగలిగారని జస్టిస్ మార్కండేయ కట్జూ నాడు వ్యాఖ్యానించారు, అంతమాత్రాన మోదీ తలపెట్టిన న్యాయనియామకాల కమిషన్ పరిపూర్ణమైనదని చెప్పడానికి వీల్లేదు. న్యాయనియామక కమిషన్లో లోపాలనే సుప్రీం కోర్టు ఎత్తి చూపిందని, ఆరుగురు సభ్యులను నియమించి ప్రభుత్వం మాటే చెల్లుబాటు అయ్యేలా అనేక నిబంధనలను చేర్చిందని, న్యాయవ్యవస్థ స్వతంత్రతను తగ్గించేలా ఉన్నందుకే ఈ కమిషన్ను రద్దు చేశారని ఉపేంద్ర బక్షి లాంటి న్యాయనిపుణులు కూడా చెప్పారు. ప్రముఖ వ్యక్తులు అన్న పేరుతో న్యాయ వ్యవస్థతో సంబంధం లేని ఇద్దరు వ్యక్తులను నియమించి వారికి వీటో చేసే అధికారం ఇవ్వడం సరైంది కాదని అనేకమంది న్యాయనిపుణులు అన్నారు. కొలీజియంలో ఉన్న మంచి లక్షణాలు ఈ కమిషన్కు లేవని, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల పాత్రే లేదని అడ్వకేట్ ఆన్ రికార్డ్ అసోసియేషన్ తరఫున వాదించిన సీనియర్ న్యాయవాది ఫాలి నారిమన్ స్పష్టం చేశారు. నిజానికి వాజపేయి హయాంలో మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వెంకటాచలయ్య నేతృత్వంలో నియమించిన రాజ్యాంగ సమీక్షా కమిషన్ కూడా న్యాయమూర్తుల నియామకానికి జాతీయ కమిషన్ అవసరమని సూచించింది. అయితే ఈ కమిషన్లో అయిదుగురు సభ్యులుండాలని వారిలో మెజారిటీ సభ్యులుగా ముగ్గురు సుప్రీం సీనియర్ న్యాయమూర్తులను నియమించాలని జస్టిస్ వెంకటాచలయ్య సూచించారు. దీని వల్ల రాజ్యాంగ మౌలిక స్వభావం దెబ్బతినదని ఆయన చెప్పారు. అంటే ఆయన కూడా న్యాయమూర్తుల నియామకంలో న్యాయవ్యవస్థదే ఆధిపత్యం ఉండాలని అభిప్రాయపడ్డారు. మోదీ ప్రభుత్వం జస్టిస్ వెంకటాచలయ్య సూచనను పాటించి, లోపాలు లేని నిష్పాక్షికమైన కమిషన్ను నియమించి ఉంటే సుప్రీంకోర్టు ఆ కమిషన్ను కొట్టేసేదే కాదు.ప్రజలు ఎన్నుకునే ప్రజాప్రతినిధులతో పార్లమెంట్ ఏర్పడుతుంది కనుక న్యాయనియామకాల విషయంలో పార్లమెంట్ మాటే చెల్లుబాటు కావాలని ప్రభుత్వాధినేతలు అనడంలో పసలేదు. పార్లమెంట్కు ప్రజాప్రతినిధులు ఏ విధంగా ఎన్నికవుతున్నారు, సరైనవారు ఎన్నికవుతున్నారా, వారిలో పెద్ద సంఖ్యలో నేరచరితులు లేరా అన్నది చర్చనీయాంశం అయితే పార్లమెంట్, చట్టసభల్లో మెజారిటీ ఉన్నంత మాత్రాన అవి చేసే చట్టాలన్నీ సరైనవి అని చెప్పడానికి కూడా వీలు లేదు. రాజ్యాంగంలో 21వ అధికరణ చెల్లదని, జీవించే హక్కు లేదని మెజారిటీ ద్వారా చట్టసభలు నిర్ణయిస్తే సరిపోతుందా? 1967లోనే గోలక్నాథ్ కేసులో అప్పటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కోకా సుబ్బారావు ప్రాథమిక హక్కులను రద్దు చేసే విషయంలో పార్లమెంట్కు అధికారాలు లేవని స్పష్టం చేశారు. ఇందిరాగాంధీ హయాంలో ఈ కేసును నీరు కార్చేందుకు ప్రయత్నిస్తే మళ్లీ సుప్రీం అడ్డుపడింది, రాజ్యాంగం మౌలిక స్వభావాన్ని మార్చేందుకు వీలు లేదని కేశవానంద భారతి కేసులో 1973లో సుప్రీం స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని 356 అధికరణను ఎడా పెడా ప్రయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను రద్దుచేయడం చెల్లదని 1994లో ఎస్ఆర్ బొమ్మయి కేసులో సుప్రీంకోర్టు తీర్పు నిచ్చింది.మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాగు చట్టాలు, విద్యుత్ సంస్కరణలు, బీమా వ్యాపారం, ట్రిబ్యునల్ సంస్కరణలకు సంబంధించి ప్రవేశపెట్టిన అనేక బిల్లులపై తీవ్ర విమర్శలు వచ్చిన విషయం మరిచిపోరాదు. పర్యావరణం, హక్కులకు సంబంధించిన కేసులను మోదీ గతంలో ఫైవ్ స్టార్ కేసులుగా అభివర్ణించారు. సుప్రీంకోర్టు వాటిని విచారణకు స్వీకరించరాదని హితవు చెప్పారు. ఇప్పుడు బెయిల్ పిటీషన్లను, ప్రజాహిత వ్యాజ్యాలను పరిశీలించకూడదని ఆయన మంత్రులు అంటున్నారు.

నిజానికి కాంగ్రెస్ హయాంలో రాజ్యాంగాన్ని ఉపేక్షిస్తూ తీసుకున్న అనేక నిర్ణయాల మూలంగానే భారతీయ జనతా పార్టీకి నైతిక బలం చేకూరింది. అదే బిజెపి ఇప్పుడు తాను తీసుకోదలిచిన రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలకు సుప్రీం అడ్డురాకూడదని భావిస్తోందా? అన్ని వ్యవస్థలూ తమ అదుపులో ఉండాలనుకోవడం ప్రజాస్వామ్యమా?

## విభ్రాంత క్రీడ

ఆధారమే లేని భూమి బొంగరాన్ని
ఆది మధ్యాంతం బాటన ఆటబొమ్మను చేసి
ఆడించే అదృశ్య దారమేది

తూరుపు తెరచాప నావనెక్కి
చీకటి సముద్రపు చివరిబొట్టును సైతం
చిటికెలో తోడేసే చేతులెవ్వరివి

చండ ప్రచండ ప్రళయాగ్ని గోళాన్ని
పడమటి పళ్ళెంలో పరమాన్నం ముద్ద చేసి
ఆంబుక్క పెడుతున్న ఆననమేది

అవని అంచులమీద అలల విన్యాసాలతో
ఆడేటి జలకన్య అడుగులకు, తడబడని
ఆట నేర్పేటి ఆ ఆదిగురువెవ్వరు

కంటికే కనబడక సంచరిస్తూ
సర్వప్రాణులను ఊపిరుల ఉయ్యాలలో
ఊపి
సయ్యాటలాడించు సాధుజంగమ ఎవరు

ఒత్తి లేదు, చమురు చుక్క లేదు
వెలిగించి ఆర్పేటి రేడు లేడు
విశ్వవినువీధుల్లో వెలిగేటి దీపాల
కాంతి కారకుడైన విభుడు ఎవడు

నేతగాడెవ్వడూ నేయనే లేదు
కంటికింపైన ఏ రంగు వేయనే లేదు
ప్రాణికోటిపై ఒల్లెడై ఒదిగిన
పారదర్శకపు పరదాను పరచిన
ప్రభువెవ్వడు

తల్లెవ్వరో, దాని ఇల్లెక్కడో
తరగ తురగమై తారాడు తావెక్కడో
దగ్ధకేళికై ఇలపైన కాలు మోపగానే
కీలలను ఎగదోయు కాలుడెవ్వడు
పంచభూతాలు ఆడేటి అవ్యక్త ఆటలు



ప్రకృతి రహస్యంగా పాడేటి పారవశ్యపు
పాటలు
కార్యకారక సంబంధ సంచలన దృశ్యాలు
మనిషి నబ్బురపరచే నైరూప్య భావచిత్రాలు

సృష్టి స్థితిలయల విభ్రాంత విన్యాస క్రీడలో
విశ్వమే మహా వింతకావ్యం

మర్మ, ధర్మాల మాటలు వేనవేలున్నా
విశ్వరహస్యాల శోధన యుగాలు దాటినా
అంతు చిక్కీచిక్కని వింత ప్రశ్నల
చింతనలో

మనిషెప్పటికీ...
కలల కల్లోల అలలపై కదలాడు పడవనే
స్నిగ్ధ ఛాయల్లో అల్లాడు అన్వేషియే
తల్లి ఒడిలోన ఆటాడు పిల్లవాడే

**గాజోజు నాగభూషణం**

## టిడిపి వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ వ్యాపారస్తులకు కరపత్రాన్ని ఆవిష్కరించిన జ్యోతుల నవీన్




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 22: జగ్గంపేట మండలం రామవరం శివారు యానాదుల కాలనీలో జ్యోతుల నవీన్ పాదయాత్ర రాత్రి బస ఏర్పాటు చేశారు. అక్కడ కాకినాడ జిల్లాకు సంబంధించిన ఇదేం ఖర్మ వ్యాపారస్తులకు కరపత్రాన్ని ఆవిష్కరించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులుమర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి బోనం సత్య నాగేశ్వరరావు( బాబు) మాట్లాడుతూ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు డూండీ రాకేష్ పిలుపుమేరకు వ్యాపారస్తుల నడ్డి విరిస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీయడానికి తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ వ్యాపారస్తులకు కార్యక్రమం తీసుకోవడం జరిగిందని వ్యాపారస్తుల ప్రయోజనాలు కాపాడడానికి ఈ కార్యక్రమం జిల్లా అంతా చేయడం జరుగుతుందన్నారు. జగన్ టాక్స్, ఉచిత ఇసుక రద్దు, విద్యుత్ ఛార్జీల పెంపు, చెత్త పన్ను, బెల్లం అమ్మకాలపై కేసులు, మరుగుదొడ్డి పన్ను సైన్ బోర్డు పై పన్ను, అద్దెల భారం, ఇంత అద్వానమైన రోడ్లకు కూడా రోడ్డు అభివృద్ధి పన్ను కట్టడం మన ఖర్మ అని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కుక్కడపు బాలాజీ, జిల్లా వాణిజ్య విభాగం సెక్రటరీ ఇంధన ఏసుబాబు, జగ్గంపేట నియోజకవర్గం అధికార ప్రతినిధి బత్తుల సత్తిబాబు, మల్ల గణేష్, అల్లు రాజు, వల్లి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగలింగేశ్వర స్వామి ప్రతిష్టా మహెూత్సవంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట డిసెంబర్ 22 ప్రజా పాలన ప్రతినిధి:మం డలపరిధిలో బూదవాడ గ్రామంలో స్వయంభు నాగ లింగేశ్వర స్వామికి నేత్రాల ప్రతిష్ట మహెూత్సవ కార్యక్ర మంలో టీడీపీ జాతీయ కోశాధికారి %ఁ% జగ్గయ్యపేట ని యోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రాజ గోపాల్ తాతయ్య పాల్గొని స్వామి వారినీ దర్శించు కున్నారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ కమి టీ సభ్యులు, గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమం -అభివృద్ధే ధ్యేయంగా పరిపాలన: ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్



నందిగామ డిసెంబర్ 22 ప్రజా పాలన ప్రతినిధి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కమ్మవారిపాలెం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు పాల్గొనిప్రభుత్వం సంక్షేమ పథకాలను వివరించారుఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ము ఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున ని ధులు కేటాయిస్తున్నారని , గ్రామాలలో ఇంటింటికి తా గునీటి కుళాయి పథకం, సీసీ డ్రైనేజీల నిర్మాణం , గ్రా మాలలో రైతు భరోసా కేంద్రాలు ,విలేజ్ హెల్త్ క్లినిక్ లు , సచివాలయ భవనాలను నిర్మాణాలు జరుగుతున్నా యన్నారు ,అవి పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటు లోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టినట్టు చెప్పారు ,అ న్ని వర్గాలకు సమన్యాయం చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభిమతమని , ప్రజా సం క్షేమమే పరమావధిగా ఆయన పాలన సాగిస్తున్నార న్నారు , సీఎం సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు , మూడేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి జరిగేలా ప్రభుత్వం పని చేసిందని , ఆ లబ్ధిని వివరించడానికి గడపగడ పకు వెళ్తున్నామని – అదేవిధంగా స్థానికంగా సమస్యలను కూడా తెలుసుకొని పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు , అన్ని వర్గాల ప్రజలకు మే లు చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రె డ్డి మరింత కాలం ముఖ్యమంత్రిగా కొనసాగాలని ప్ర జలు కోరుకుంటున్నట్లు చెప్పారుఈ కార్యక్రమంలో గ్రా మ సర్పంచ్ పెంటమాల నిర్మల ,మాజీ సర్పంచ్ వేల్పు ల కిషోర్ ,రాజేంద్ర ,పెసరమల్లి స్టాలిన్ , చంద్ర కోటేశ్వ రరావు ,జంపాని సుబ్బారావు ,మండల పార్టీ కన్వీనర్ శివనాగేశ్వరరావు ,సచివాలయ సిబ్బంది– వాలంటీర్లు ,తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ అధికారుల ఓవరాక్షన్‌పై మండిపడ్డ జనసేన నాయకులు

రాజమహేంద్రవరం, ప్రజా పాలన ప్రతినిధి : పన్నులు చెల్లించకపోతే స్థానం స్వాధీనం చేసుకుని భవనాలను నిర్మిస్తామంటూ రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల నోటీసులపై జనసేన నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పన్ను సాకుతో ప్రజల స్థలాలను కబ్జా చేసే ఆలోచన విరమించాలని జనసేన పార్టీ రాజమహేంద్రవరం అధ్యక్షులు వై.శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం నగర మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్, రాజమండ్రి నగర ఇంచార్జ్ అతి సత్యనారాయణ సమక్షంలో వైసీపీ ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలి, జగన్ పోవాలి పవన్ రావాలి అంటూ పెద్ద ఎత్తున జనసైనికులు నినాదాలు చేస్తూ కార్పొరేషన్ ఆఫీస్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ





సందర్భంగా కందుల దుర్గేష్ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలనలో దివాలా తీసిన వైసిపి ప్రభుత్వం కొత్తగా భూకబ్జాకోరు అవతారం ఎత్తిందని మండిపడ్డారు. పన్నులు కట్టకపోతే నోటీసులు ఇచ్చి పన్నులు కట్టించుకునే ప్రభుత్వాన్ని చూసాము కానీ ఇలా పన్నుల సాకుతో స్థలాన్ని స్వాధీనం చేసుకునే కుట్రపూరిత ప్రభుత్వాన్ని చూడడం ఇదే మొదటిసారి అని అన్నారు. ప్రతి కష్టానికి ప్రజల పక్షాన పోరాడుతున్న పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జనసేన పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల కష్టాలు తీరతాయని తెలిపారు. జనసేన పార్టీ రాజమండ్రి అధ్యక్షులు వై శ్రీనివాస్ మాట్లాడుతూ సుమారు రాజమహేంద్రవరంలోని 330 పైగా స్థలాలకు కార్పొరేషన్ అధికారులు పన్ను కట్టని పక్షంలో కమ్యూనిటీ హాలు లేదా సచివాలయాలు కడతామని నోటీసులతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం అధికారుల దిగజారుడు తనానికి నిదర్శనమని అన్నారు. ఇప్పటివరకు రౌడీలు గుండాలు మాత్రమే భూకబ్జాలకు పాల్పడేవారని ఇప్పుడు ప్రభుత్వమే నేరుగా భూకబ్జాలకు పాల్పడడం సిగ్గుచేటని ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా తప్పు పట్టారు.

అ తి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం ఖాళీ స్థలాలను కబ్జా చేసే ప్రయత్నం చేస్తుందని మళ్లీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మన ఇంటిని కూడా లూటీ చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు నారాయణ గౌడ్ ,జిల్లా కార్యదర్శులు జామి సత్యనారాయణ, తేజోమూర్తుల నరసింహమూర్తి, బోడపాటి రాజేశ్వరి, జిల్లా సహాయ కార్యదర్శి గెడ్డం నాగరాజు, నగర వైస్ ప్రెసిడెంట్స్ దాసరి గురునాధరావు, రాజేష్ కన్నా, గుత్తుల బుల్లయ్య,నగర ప్రధాన కార్యదర్శులు షేక్ భాషా, అల్లంకి నాగేశ్వర్రావు, పైడి రాజు, నల్లశెట్టి వీర్రాజు, నగర కార్యదర్శులు కప్పల సూర్యప్రకాష్, ముమ్మిడి భాగ్యలక్ష్మి, యందం ఇందిరా, అల్లాటి రాజు,చలపతి, విన్నా వాసు, గుణ్ణం శ్యామ్, సురేష్ నాయుడు,ఆసూరి సుధాకర్, సంయుక్త కార్యదర్శులు చైతన్య కుమార్, షేక్ బషీర్, చక్రపాణి, పొట్నూరి శ్రీనివాస్, పాలిక సతీష్, కిల్లా జయలక్ష్మి, ప్రచార కార్యదర్శి పి.వి.వి. సత్యనారాయణ మరియు ఇతర జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు భారి ఎత్తున పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థలో నూతన సంస్కరణలు ప్రవేశపెడుతున్న ముఖ్యమంత్రి జగన్: జ్యోతుల చంటిబాబు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.:ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో నూతన సంస్కరణలతో ముందుకు వెళుతున్నారని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు అన్నారు. ఈరోజు జగ్గంపేట అంబేద్కర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ నందు జగ్గంపేట నియోజకవర్గ నాలుగు మండలాలకు సంబంధించిన 3225 8 వ తరగతి విద్యార్థుల కు బైజ్యూస్ కంటెంట్ కల్గిన టాబ్ లను విద్యార్థుల కు అందజేశారు, కార్యక్రమంలో వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల కు అమ్మఒడి,విద్యా దీవెన,విద్యా కానుక, వసతి దీవెన, బుక్స్, యూనిఫామ్స్, షూస్, బుక్స్ తో పాటు విద్యార్థులు ప్రయివేటు స్కూల్ పిల్లలకు దీటుగా తయారవ్వాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని పేదరికం వల్ల పొందలేకుండా ఉండకూడదని రాష్ట్రంలో 4.60 లక్షల విద్యార్థులకు, 60 వేల మంది ఉపాధ్యాయులకు ఈ టాబ్ లు అందిస్తున్నారు అన్నారు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యా వ్యవస్థలో జగన్ కు ముందు కాలము జగన్ తరువాత కాలము అని అనుకునేలా నాడు నేడు ద్వారా స్కూల్స్ అభివృద్ధి, ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ గా పేదలకు విద్య అందుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు అత్తులూరి నాగబాబు, తోట రవి, చల్లగళ్ళ దొరబాబు,మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, ఉపసర్పంచ్ బండారు రాజా గారు జగ్గంపేట ఎంపీటీసీ లు ఆకుల శ్రీధర్ గారు చెరుకూరి జయరాజ్ గారు గ్రామ సర్పంచ్ లు వైసీపీ నాయకులు నాలుగు మండలాల విద్యాశాఖా అధికారులు,పలువురు నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ఈ- టాబ్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు





నందిగామ డిసెంబర్ 22 ప్రజా పాలన ప్రతినిధి: ప ట్ట ణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 వ తర గతి విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ఈ – ట్యాబ్ లను శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రా వు గురువారం అందజేశారు .అనంతరం గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరిం చుకొని జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ఏ ర్పాటుచేసిన మ్యాథ్స్ ఎగ్జిబిషన్ నుఆయన ప్రారం భించి, విద్యార్థులతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల ను తన సొంత కుటుంబ సభ్యుల మాదిరి ఎంతో శ్రద్ధ తీసుకొని వారికి అవసరమైన అన్ని సమకూరుస్తూ, విద్యార్థుల పట్ల ప్రేమానురాగాలు కురిపించే జగన్ మామయ్యగా నిలిచారన్నారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ మీద రూ.55 వేల కోట్ల పైచిలుకు ఖ ర్చుపెట్టి నాడు –నేడు కార్యక్రమం ద్వారా పాడుబ డి న ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాల కంటే ఉన్నతంగా తీర్చిదిద్దారని అమ్మ ఒడి – గోరుముద్ద –జ గనన్న విద్యా దీవెన– వసతి దీవెన లాంటి పథకాలు అమలు చేస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బా టలు వేస్తున్నారని తెలిపారు విద్యార్థుల తల్లిదం డ్రు లు కూడా విద్యార్థుల నడవడికపై ప్రత్యేక శ్రద్ధ వహిం చి వారికి మంచి –చెడులు నేర్పాలని , క్రమశిక్షణగా వి ద్యార్థులను పెంచితేనే వారి జీవితంలో బాధ్యతగా ఉ న్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు ,సంక్షేమ పథ కాల ద్వారా వైయస్ జగన్ ప్రభుత్వ నిధులను పప్పు–బెల్లల్లా పంచుతున్నారని ప్రతిపక్షాలు విమర్శలు చే స్తున్నాయని , సంక్షేమ పథకాల అమలు – పనితీరుపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ద్ర వ్యోల్బణం పై చేసిన ప్రకటన ప్రతిపక్షాలకు చెప్పుదెబ్బ లాంటిదని చెప్పారుఈ కార్యక్రమంలో నగర పంచా యతీ కమిషనర్ డాక్టర్ జయరాం ,పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాంబాబు నాయక్ ,ఎంఈఓ బాలాజీ నాయక్ ,ఎమ్మార్వో నరసింహారావు ,పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఓర్సు భవాని ,కౌన్సిల్ మరియు కో ఆప్షన్ స భ్యులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు ..

## ఘనంగా సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు.



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి. ): నరసరావుపేట రూరల్ మండలంలో జరిగిన సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి .నరసరావుపేట రూరల్ మండలంలోని.. వినుకొండ రోడ్డులో గల రెడ్డి బాయ్స్ హాస్టల్ నందు జరిగిన సీఎం జగన్ మోహన్ రెడ్డి 50వ పుట్టిన రోజు వేడుకల్లో శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. కేక్ కట్ చేసి సీఎం కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కేసానుపల్లి గ్రామంలో జరిగిన సీఎం జగన్ గారి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నారు. దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ క్యూట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులను సందర్శించిన గండేపల్లి మండల ఎమ్.పి.పి. చల్లగాళ్ల దొరబాబు





జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.తాళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నాడు నేడు కార్యక్రమం లో భాగంగా 72 లక్షల మంజూరు చేసిన జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబుకు కృతజ్ఞతలు తెలిపిన గండేపల్లి మండల ఎంపీపీ చల్లగాళ్ల దొరబాబు కాకినాడ జిల్లా.వ్యవసాయ సలహామండలి సభ్యులు ఓబిన్నివీరబాబు మాట్లాడుతూ గతంలో 20 నుండి 30 లక్షలు మండల ప్రజాపరిషత్తు పాఠశాలకు గాని పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దడానికి మంచి విద్యను అందించడానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మంచి ఆలోచనతో అడుగు వేస్తున్నారని దానికి ఇదే నిదర్శనం అని..ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మ దిన వేడుకలు ఘనంగా జరిగాయి అని రాబోయే రోజుల్లో ఇదే ప్రభుత్వం రావాలని మళ్ళీ ఇటువంటి మంచి మంచి కార్యక్రమలు ఎన్నో చేయాలనీ.ఆయన అన్నారు అనంతరం పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ గ్రామ ఎంపీటీసీ సభ్యుడు చెల్లూరి రాంబాబు ఆర్థిక సహాయంతో కొన్న స్టడీ మెటీరియల్ ఎంపీపీ దొరబాబు చేతుల మీదగా అందజేశారు ఈ కార్యక్రమంలో జక్కలింకి రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి నాగమణి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు గ్రామ వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జై భీమ్ భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గోదా జాన్ పాల్



పల్నాడు జిల్లా .నరసరావుపేట. డిసెంబర్ 22 ( ప్రజా పాలన ప్రతినిధి): జై భీమ్ భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రకటించిన మొదటి జాబితాలో నరసరావుపేట అసెంబ్లీ అభ్యర్థిగా గోదా జాన్ పాల్ ను ప్రకటించారు. గురువారం విజయవాడ జై భీమ్ భారత్ పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు మేడికొండ జయకుమార్ అధ్యక్షతన వ్యవస్థాపక అధ్యక్షులు పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాలు 25 పార్లమెంట్ స్థానాలు ఉండగా వాటిలో 30 అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులను ఐదు పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థులను ఈరోజు మొదటి జాబితాలో పేర్లను ఖరారు చేయగా వాటిలో గత కొన్ని సంవత్సరాలుగా నరసరావుపేట నియోజకవర్గం తో పాటు ఈ ప్రాంతంలో పేద బడుగు బలహీన వర్గాల సమస్యల పక్షాన నిరంతరం పోరాటం చేస్తున్న గోదా జాన్ పాల్ పేరును నరసరావుపేట అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించడానికి హర్షిస్తూ అధినేత జడ శ్రావణ్ కుమార్ కి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు మేడికొండ జయకుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గం లో రానున్న రోజుల్లో మండల కమిటీతో పాటు పార్టీ గ్రామ కమిటీలు అలాగే బూతు కమిటీలను ఏర్పాటుచేసి పార్టీ బలోపేతానికి ఉన్న రాజకీయ పార్టీలకు ధీటుగా పార్టీని బలోపేతం చేసి నియోజకవర్గంలో ప్రతి పేదవాడి సమస్య పక్షాన పని చేయడానికి ముందుంటానని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది అసెంబ్లీ అభ్యర్థి గోదా జాన్ పాల్ తెలిపారు.

## ఆరికిరేవుల లోఘనంగా జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం ఆరికిరేవుల గ్రామం వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీ చావ చిన పాపారావు ,చావా నాని బాబు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి 50వ పుట్టినరోజు సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి సెంటర్లో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి పేద వృద్ధులకు వికలాంగులకు పళ్ళు మరియు దుప్పట్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు మట్టా బ్రహ్మాజీ మల్లిపూడి రాజేష్ ముప్పిడి బుజ్జి బాబు కండేలి రామారావు,ముప్పిడి కృష్ణ ,ఆమదాల బుజ్జి,గాడి లక్ష్మణరావు ,కాకుల రాంబాబు మారిశెట్టి నారాయణ బాదంపూడివెంకటరమణ గ్రామ పెద్దలు పోతుల ఏకో నారాయణ, మిద్దె గంగాజలం వైఎస్ఆర్సిపి కార్యకర్తలు యువత ఆరికిరేవుల గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కుమారదేవం లోఘనంగా జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



కొవ్వూరు ప్రజాపాలన ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం కుమారదేవం లో యం.పి.టీ. సి యండపల్లి నటరాజరాణి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ పుట్టినరోజు సందర్భంగా కుమారదేవం పంచాయతీ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేశారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు యువత,వార్డు మెంబర్లు,వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత తత్వవేత్త రామానుజన్ జన్మదిన వేడుకలు



చందర్లపాడు డిసెంబర్ 22 ప్రజాపాలన ప్రతినిధి:మం డల పరిధిలోని లక్ష్మీపురం ప్రాథమికోన్నత పాఠశాల లో గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘ టించారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు గ ణిత నమూనాలను తయారుచేసి ప్రదర్శించారు అ వదాన కార్యక్రమం, వ్యాసరచన డిబేట్ క్విజ్ తదితర కార్యక్రమాలు ఈ సందర్భంగా నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఇందిర ఇతర ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదిత రులు పాల్గొన్నారు

## చర్చిల అభివృద్ధికి సీఎం జగన్మోహన్ రెడ్డి 175 కోట్లు మంజూరు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి . రొంపిచర్ల మండలంలోని రామిరెడ్డిపాలెం గ్రామంలో జరిగిన చర్చ్ ప్రారంభోత్సవం, సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా నూతనంగా నిర్మించిన చర్చ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేక్ కట్ చేసి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు, పాస్టర్లకు బట్టలు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...ప్రేమ కరుణను ప్రపంచానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి యేసు క్రీస్తు అన్నారు. ప్రపంచం అంతా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్టమస్ అని అన్నారు. దావీదు పట్టణములో నేడు ప్రభువైన యేసుక్రీస్తు జన్మించెను అని పరిశుద్ధ గ్రంథంలోని వాక్యాలను వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏపీ వ్యాప్తంగా చర్చిల అభివృద్ధికి సీఎం జగన్ రూ.175 కోట్ల నిధులను కేటాయించారని అన్నారు. ఈ నిధులను చర్చిల నిర్మాణం, మరమ్మతులు, ఇతర పనులకు ప్రభుత్వం వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రూ.కోటి మేర అందించనుందన్నారు. కొత్త చర్చిల నిర్మాణం, పాత చర్చిల పునర్నిర్మాణం, మరమ్మతులు, చర్చి నిర్వహించే సంస్థలు, స్మశాన వాటికల ఆధునీకరణకు ఈ నిధులు వెచ్చించనున్నట్లు తెలిపారు. పాస్టర్లు అందరికీ ఇళ్ళ స్థలాలు కూడా కేటాయించిన ఘనత జగన్ ది అన్నారు. రానున్న కాలంలో మరికొంత మంది పాస్టర్లు స్థలాల మంజూరు చేయడం జరుగుతుంది అన్నారు.

## అంగన్వాడీలకు పెండింగ్లో ఉన్న మెనూ చార్జీలను విడుదల చేయాలి: సిఐటియు



నందిగామ డిసెంబర్ 22 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలోని సిపిడిఓ కార్యాలయంలో సూపర్వైజర్ కరు ణకు అంగన్వాడి మెనూ చార్జీలను వెంటనే విడుదల చేయాలని అంగన్వాడీలకు బూతులు లెవల్ ఆఫీసర్ డ్యూటీ నుంచి మినహాయించాలని కోరుతూ ఆమెకు సిఐటియు మండల కార్యదర్శి కే గోపాల్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ2022 జూలై నెల నుండి అంగన్వాడీ సెంటర్ కు వచ్చే గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు భోజ నం వండిపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా గత 5 నెలలుగా నిర్ణయించబడిన మెనూ ప్రకారం అంగస్డీ కేంద్రంలో పౌష్టికాహారాన్ని వండి పెడుతున్నారు. దానికి అయ్యే ఖర్చులకోసం ప్ర తి అంగన్వాడీ సెంటర్కు అడ్వాన్స్ ఇస్తామని తెలి పారు. కానీ నేటికి 6 నెలలవుతున్నా ఒక్క రూపాయి కూడా నిల్లులు చెల్లించలేదు. అంగన్వాడీ కార్యకర్తలు వారి సొంతడబ్బులు ఖర్చు పెట్టి లేక పోతే అప్పులు చేసి వండి పెట్టాల్సి రావటం చాలా కష్టంగా ఉంద న్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ సీనియర్ నందిగాం ప్రాజెక్టు అధ్యక్ష కార్యద ర్శులు సరళ ,సువర్చల ,రాజీ ,సువర్ణ, పాల్గొన్నారు.

## వైయస్సార్ హెల్త్ క్లినిక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలి: పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. డిసెంబర్ 22 (ప్రజా పాలన ప్రతినిధి): జిల్లాలో నాడు నేడు కార్యక్రమం కింద అభివృద్ధి చేస్తున్న, నిర్మితమవుతున్న వైయస్సార్ హెల్త్ క్లినికులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తదితరుములను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో జల జీవన మిషన్, నాడు నేడు పనులు పురోగతిపై సంబంధిత అధికారులతో, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిర్మితమవుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, బయో వేస్ట్ సెంటర్ కూడా ఉండేలా చూడాలని ఆయన సూచించారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా నిర్మితమవుతున్న పాఠశాలల అదనపు గదిలోకి సంబంధించి లేదా నూతన భవన సముదాయానికి సంబంధించి పనులను వేగవంతం చేయాలని ముడుగు సరుకుల కొరత లేకుండా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ, ఏపీ ఎం ఐ డి సి, ఆర్ అండ్ బి మరియు పంచాయతీరాజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల చెడు ప్రభావాలు - నివారణ చర్యలపై బాలికలతో చర్చ కార్యక్రమం



గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, శేకూరు గ్రామం హైస్కూల్ లో చైల్డ్ రైట్స్ అడ్వకేసీ ఫౌండేషన్ - క్రాఫ్ అధ్వర్యంలో బాల్య వివాహాల చెడు ప్రభావాలు - నివారణ చర్యలపై కిశోరి బాలికలతో చర్చ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేబ్రోలు మండలం ప్రజా పరిషత్ అధ్యక్షులు కోకిలిగడ్డ సాహితీ కిరణ్ మాట్లాడుతూ అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తి కాకుండా వివాహం చేస్తే దానిని బాల్యవాహం అంటారని, బాల్య వివాహాలు జరగడానికి ప్రధాన కారణాలు సామాజిక కట్టుబాట్లు, సంప్రదాయాలు, అభద్రతభావం, మేనరికలు, పెద్దవాళ్ల కోరికలు, పేదరికం, కుటుంబ భారం ఎక్కువమంది ఆడపిల్లలు ఉండటం. బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ఫలితాలలో అత్యంత ప్రమాదకరమైనది చిన్న వయసులోనే గర్భం దాల్చడం, దీని ఫలితంగా ప్రసవ సమయంలోనే తల్లి మరియు శిశు మరణించడం, చదువు మధ్యలోనే ఆపివేయటం, వెనకబాటు తనం, అభివృద్ధికి ఆటంకం, గృహింస, లైంగిక హింసలు పెరుగుతాయని, బాల్య వివాహ నిరోధక చట్టం- 2006 ప్రకారం నేరమని ఈ చట్ట ప్రకారం వివాహంలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొన్న వారు ఎవరైనా నేరస్తులని తెలియజేస్తూ, బాల్య వివాహాలను అడ్డుకునేందుకు చట్ట ప్రకారం జిల్లా స్థాయిలో



కలెక్టర్, డివిజన్ స్థాయిలో %=.ణ.ా%, ప్రాజెక్ట్ స్థాయిలో %జ.ణ్రా.ా%, మండల స్థాయిలో %వీ.=.ా%, గ్రామస్థాయిలో %ఎ.=.ా%, పంచాయతీ సెక్రెటరీ ప్రతినిధులుగా ఉంటారని, ఎవరైనా బాల్య వివాహాలు చేయాలని చూస్తే వీరికి తెలియజేయాలని, బాల్య వివాహాలు నిర్మూలనలో బాలల పాత్ర చాలా అవసరమని, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, పిల్లలు తల్లిదండ్రులకు నమ్మకాన్ని కల్పించి, లక్ష్యంతో చదువుకోవాలని అలాగే పిల్లలు సమ వయస్కుల వారికి అవగాహన కల్పించాలని ఇది మనందరి బాధ్యతని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు %ఖ.ా% ప్రసాద్ మాట్లాడుతూ బాలల హక్కుల గురించి అందరికీ అవగాహన అవసరమని,బాలలను సమానంగా చూస్తూ, సమాన అవకాశాలు కల్పించాలని, బాలల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు అందరం కలిసి పని చెయ్యాలి, బాలల పై కుటుంబాలలో, సమాజంలో అనేక రకాల వివక్ష, వేధింపులు జరుగుతున్నాయని, వాటిని అరికట్టవలసిన బాధ్యత అందరిపై ఉందని, బాలలు ఆత్మవిశ్వాసం, సరైన లక్ష్యసాధన, సమయపాలన పెంపొందించుకొనుట లాంటి జీవన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. బాలలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు 1098 చైల్డ్ హెల్ప్ లైన్, 181 మహిళా హెల్ప్ లైన్,100 పోలీసువారికి ఫోన్ చేసి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాతంగి శ్యామల, గ్రామ పెద్ద కోకిలిగడ్డ కిరణ్, చేబ్రోలు మండలం %ాఎజ% హెల్త్ సూపర్వైజర్ %ాఖ%.బీబమ్మ, క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ జి.వెంకయ్య, ఉన్నత పాఠశాల సిబ్బంది ఎం. సుబ్బారావు, సచివాలయం %ూ.చీ.వీ% రాధిక, మహిళా సంరక్షణ కార్యదర్శి ఫణి ప్రవల్లిక, ఆశావర్కర్లు, కిశోరి బాలికలు పాల్గొన్నారు.

## హరిహర ఫుడ్ కోర్టు లో ఎ. సి రూమ్ ప్రారంభించిన రాష్ట్ర మంత్రి అంబటి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. డిసెంబర్ 22 ( ప్రజా పాలన ప్రతినిధి )నరసరావుపేట పట్టణంలో యల్. బి. మార్కెట్ సెంటర్ లో రామిశెట్టి కొండలరావు నూతన వ్యాపార సంస్థ ఐన "హరి హర ఫుడ్ కోర్టు" ని రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి చేతులు మీదుగా నూతనంగా నిర్మించిన ఎ. సి రూమ్ ని మంత్రి అంబటి రాంబాబు చేతులు మీదుగా ప్రారంభించు కోవడం జరిగింది అని హరిహర ఫుడ్ కోర్టు యజమాని రామిశెట్టి కొండలరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మంచి ఫుడ్ కోర్టు ఏర్పాటు చేయడం చాలా మంచిది అని, ఈ యొక్క వ్యాపారం అభివృద్ధి చెందాలి అని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు కి మెమోంటో అందజేశారు. ఈకార్యక్రమంలో యన్. కె.ఆంజనేయులు, నిమ్మిశెట్టి శ్రీను,తిరపతయ్యబొబ్బిలి నాయుడు, వికాస్, కిరణ్, గణేశ్, సాయి, భవన్, సలీమ్, సురేంద్ర, మహేష్, బంగారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులను సందర్శించిన గండేపల్లి మండల ఎమ్.పి.పి. చల్లగాళ్ల దొరబాబు





జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.తాళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నాడు నేడు కార్యక్రమం లో భాగంగా 72 లక్షల మంజూరు చేసిన జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబుకు కృతజ్ఞతలు తెలిపిన గండేపల్లి మండల ఎంపీపీ చల్లగాళ్ల దొరబాబు కాకినాడ జిల్లా.వ్యవసాయ సలహామండలి సభ్యులు ఓబిన్నివీరబాబు మాట్లాడుతూ గతంలో 20 నుండి 30 లక్షలు మండల ప్రజాపరిషత్తు పాఠశాలకు గాని పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దడానికి మంచి విద్యను అందించడానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మంచి ఆలోచనతో అడుగు వేస్తున్నారని దానికి ఇదే నిదర్శనం అని..ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మ దిన వేడుకలు ఘనంగా జరిగాయి అని రాబోయే రోజుల్లో ఇదే ప్రభుత్వం రావాలని మళ్ళీ ఇటువంటి మంచి మంచి కార్యక్రమలు ఎన్నో చేయాలనీ.ఆయన అన్నారు అనంతరం పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ గ్రామ ఎంపీటీసీ సభ్యుడు చెల్లూరి రాంబాబు ఆర్థిక సహాయంతో కొన్న స్టడీ మెటీరియల్ ఎంపీపీ దొరబాబు చేతుల మీదగా అందజేశారు ఈ కార్యక్రమంలో జక్కలింకి రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి నాగమణి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు గ్రామ వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ కే శ్రీనివాసులుకు జాయింట్ సెక్రెటరీ హోదా కల్పించిన ప్రభుత్వం



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్. 22.జిల్లా సంయుక్త కలెక్టర్ గా పని చేస్తున్న డాక్టర్ కె.శ్రీనివాసులు కు జాయింట్ సెక్రటరీ హోదా కల్పిస్తూ ప్రభుత్వం బాపట్ల జిల్లాలో ప్రజలకు ప్రభుత్వం నుంచి రావలసిన లబ్ధిని ప్రజలందరికీ అందే విధంగా తన వంతు తాను కృషి చేసే విధానంలో ప్రజలందరికి ఏ సమస్య ఉన్న ప్రభుత్వానికి చెప్పి వారి సమస్యలను పరిష్కారం చేసి మరెన్నో మంచి కార్యక్రమాలలో పాల్గొని ప్రభుత్వం గుర్తించి,గురువారం ఉత్తర్వులు జారీచేసింది. ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడగానే జేసీ శ్రీనివాసులు మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ కె.విజయ కృష్ణన్ కలెక్టర్ ఛాంబర్ లో కలిశారు. అనంతరం జెసికి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పుష్ప గుచ్చం అందజేసి అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులను పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న జిల్లా కలెక్టర్లు విజయ కృష్ణ.

## నరసరావుపేట పి ఎన్ సి అండ్ కేఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు




పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 22. (ప్రజా పాలన ప్రతినిధి): నరసరావుపేట పి ఎన్ సి అండ్ కె ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో బీఎస్సీ అండ్ జి ఎన్ ఎం నర్సింగ్ విద్యార్థుల చే సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాసంస్థల జాయింట్ సెక్రెటరీ పి శ్రీనివాస ప్రసాద్ ఎల్ జి ఎఫ్ చర్చ్ సిస్టర్ గ్రేస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక రక్షకుడు పాపములను కడుగుటకు వచ్చిన పరిశుద్ధుడు ఏసుప్రభువు అని అన్నారు మనము కూడా పరిశుద్ధులుగా మార్చబడాలని తెలిపారు కళాశాల ప్రిన్సిపాల్ గోపీనాథ్ మాట్లాడుతూ ఆశ్చర్యవంతుడు ఆశ్చర్యకర్త అని తెలిపారు. పీజీ ప్రిన్సిపాల్ కౌసిక్ మాట్లాడుతూ చెప్పారు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి సుజికల్పన మాట్లాడుతూ క్రిస్టమస్ అనేది పండుగ కాదు అని మనము దేవుని ని మనసులోకి ఆహ్వానించుట అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముక్తేశ్వరం ఉన్నత పాఠశాలలో లాప్టాప్ లను పంపిణీ చేసిన, ఎమ్మెల్యే చిట్టిబాబు



అయినవిల్లి డిసెంబర్ 22 ప్రజాపాలన ప్రతినిధి.:అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం ముక్తేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలం లోని స్థానిక శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు 625 మంది.ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్థానిక శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు లాప్ టాప్ లను గురువారం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అయినవిల్లి మండల పరిధిలో ఉన్న ప్రతి గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ సభ్యులు, మరియు ఎంపీపీ, జడ్పిటిసి, వైస్ ఎంపీపీ,మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి మహా ఔషధం రాగిజావ..



అమరావతి,ప్రజాపాలన ప్రతినిధి: – ఆరోగ్యమే మహాభాగ్యము అనే సూక్తిని అనుసరించి పిల్లలకు బలవర్ధక ఆహారం అందించే దానిలో భాగంగా విద్యార్థులు నిత్యం ఆరోగ్యంగా వంతులుగా ఉండాలనే తపనతో మండల విద్యాశాఖాధికారి మేడా శ్రీనివాసరావు చరవతో స్థానిక శాసనసభ్యులు నంబూరు శంకరరావు సహకారంతో కర్ణాటక వారు వితరణ చేసిన రాగి జావను మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బిసి జూపూడి విద్యార్థులకు ఒక్కొక్కరికి పది గ్రాముల చొప్పున పేరెంట్ కమిటీ సభ్యులు,ఉపాధ్యాయులు గురువారం అందజేశారు.రాగి జావను సేవించడం వలన ఎముకల బలహీనతను,రక్తహీనతను అరికట్టేందుకు రాగులు ప్రధాన పాత్ర పోషిస్తాయని ప్రధానోపాధ్యాయులు బలుసుపాటి సత్యనారాయణ విద్యార్థులకు తెలియజేశారు.రాగిజావను అందించేందుకు చరవ తీసుకున్న స్థానిక శాసన సభ్యులు నంబూరు శంకరరావు,మండల విద్యాశాఖాధికారి మేడా శ్రీనివాసరావులకు విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు



గోకవరం ప్రజాపాలన డిసెంబర్ 22: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలోని వీరలంక పల్లి గ్రామంలోని హిందూ స్మశాన వాటికకు మండల ప్రజా పరిషత్ నిధులతో సుమారు 4లక్షల రూపాయలు హిందూ స్మశాన వాటికకు మంజూరు చేయడం జరిగిందని ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు అన్నారు గురువారం పంచాయతీ నిధులతో నూతన బోరు ఏర్పాటుకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు మాట్లాడుతూ..మండలంలో కొన్ని గ్రామాల్లో ప్రధాన సమస్యగా ఉన్న స్మశాన వాటిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఆదేశాల మేరకు మండలంలో అనేక అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే జ్యోతుల చంటి బాబు సారథ్యంలో మండల ప్రజా ప్రతినిధులందరి ప్రతి గ్రామంలోనూ పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేయకపోతే బిజెపి రాజకీయంగా మూల్యం చెల్లించక తప్పదు: ఎమ్మార్పీఎస్




పల్నాడు జిల్లా. నరసరావుపేట .డిసెంబర్ 22.( ప్రజా పాలన ప్రతినిధి )ఎస్సీ వర్గీకరణ పార్లమెంటు సమావేశాల్లో చేయకపోతే బిజెపి రాజకీయంగా మూల్యం చెల్లించక తప్పదని ఎమ్మార్పీఎస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు గురువారం పల్నాడు జిల్లా కార్యాలయంలో కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వర్గీకరణపై తేల్చకుండా పార్లమెంటు సమావేశాలు ముగించడం నమ్మకద్రోహమే నని అన్నారు.ఎస్సి వర్గీకరణ చేయాలంటూ కేంద్ర నిర్లక్ష వైఖరిని కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ మరియు ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ జెండాలతో నిరసన ప్రదర్శన చేపట్టామని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను విస్మరిస్తే బీజేపీ తగిన రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని, వర్గీకరణ పట్ల బిజెపి పార్టీ దాటవేసే ధోరణిని మోసపూరిత వైఖరిని మానుకోని న్యాయమైన వర్గీకరణను చేపట్టాలని డిమాండ్ చేశారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మోసపూరిత ధోరణి నిరసిస్తూ వర్గీకరణ చేయాలంటూ ఎంఎస్పీ జెండాలతో నిరసన ప్రదర్శన ధర్నాను ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలను మోసం చేసి బీజేపీ ఎట్లా అధికారంలోకి వస్తుందో ఆలోచించాలని అన్నారు. 28 ఏండ్లు ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా ఉండి పార్లమెంట్ లో బిల్లు పెట్టాల్సిన సమయంలో మౌనంగా వహించడం సిగ్గుచేటు అని అన్నారు.బిజెపి రాజకీయంగా ఎదగడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా మాదిగలను మోసం చేసి అధికారంలోకి రావడం కల గానే మిగిలిపోతుందని హెచ్చరించారు. గతంలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తాం అని హామీ ఇచ్చిన బిజెపి 8 సంవత్సరాలు గడుస్తున్నా హామీని అమలు పరచడంలో విఫలమైందని మండిపడ్డారు. మాదిగల మౌనాన్ని చేతకాని తనంగా భావిస్తే బిజెపి రాజకీయంగా తగిన మూల్యంచుకోక తప్పదని ఎచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిరు గురి నాగరాజు మాదిగలి వినుకొండ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి , మల్లవరపు బాబు మాదిగ ఎం ఎస్ పి నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి , కనుమూరి కోటేశ్వరావు మాదిగ ఎం ఎస్ పి సీనియర్ నాయకులు , అద్దంకి బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ , గుండాల నగేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు, మక్కెన పుట్టయ్య మాదిగ , తాళ్లూరి దేవదానం మాదిగ, మల్లవరపు రాజశేఖర్ మాదిగ, కోటా చంటి మాదిగ చిలకలూరిపేట ఎం ఎస్ పి నాయకులు , మిట్ట మహేష్ మాదిగ, మిట్ట సాగర్ మాదిగ , సత్యానందం మాదిగ , మిట్ట ప్రభు మాదిగ , సలీం ముస్లిం మైనార్టీ " సుభాని , నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## జల కాలుష్యంపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం స్పందించాలి




రాజమహేంద్రవరం, ప్రజా పాలన ప్రతినిధి:కాలుష్యం బారిన పడుతున్న గోదావరి నదిని పరిరక్షించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం స్పందించాలనిఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలల యాజమాన్య సంఘం అధ్యక్షుడు కె.వి.ఆర్.ఎన్.నరసింహరావు కోరారు. పేపర్ మిల్లు జల కాలుష్యాన్ని అరికట్టాలంటూ పుష్కరాల రేవు వద్ద గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షుడు టి.కె.విశ్వేశ్వర రెడ్డి చేస్తున్న రిలే నిరాహారదీక్షలు గురువారం 38వ రోజుకు చేరుకున్నాయి.ఈ దీక్షకు ఆయన మద్దతు ప్రకటించారు.అనంతరం ఇ.మెయిల్ మెసేజ్ ఉద్యమాన్ని ప్రారంభించారు. కాలుష్యం నుంచి గోదావరి నదిని పరిరక్షించాలని సంక్షిప్త సమాచారాన్ని రాష్ట్ర పతి, ప్రధాన మంత్రి, గవర్నర్, సీయం,లకు ఆయన పంపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేపర్ మిల్లు రసాయన వ్యర్థ జలాలు గోదావరిలో కలవడం వల్ల మత్స్య సంపద నాశనం కావడమే కాకుండాప్రజలు దీర్ఘకాలిక వ్యాధులకు గురవుతున్నారని చెప్పారు.దీక్షలో ఉన్న విశ్వేశ్వరరెడ్డి ఆరోగ్య పరిస్థితిని కూడా లెక్కించి,ఆ మేరకు పేపర్ మిల్లు యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని సూచించారు.విశ్వేశ్వరరెడ్డి రెడ్డి మాట్లాడుతూ తాము చేపట్టిన ఉద్యమానికి గవర్నర్ కార్యాలయం నుంచి స్పందన వచ్చిందని వివరించారు. ఇకపై పోస్టు కార్డుల పై కాలుష్యం నుంచి గోదావరిని రక్షించాలని రాయాలని సూచించారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.నారాయణరావు, అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ హబీబ్ బాషా, అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు వాసు, పినిశెట్టి సుబ్బరాజు,డి.వి.రెడ్డి, ఎం.కె.ఎస్.ప్రసాద్ పాల్గొన్నారు.

## క్రీస్తే ప్రేమమయుడు....



పల్నాడు జిల్లా, ప్రజాపాలన ప్రతినిధి: యేసు క్రీస్తు ప్రేమామయుడని ఆర్సియం పాదర్ అనిల్ కుమార్ క్రీస్తు సందేశాన్ని అందించారు.బుధవారం దుర్గిలో ని విద్యుత్ కార్యాలయంఆవరణలో ఎఈ రాంబాబు ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ఆ యనపాల్గొని ప్రసంగించారు.మానవాళిమనుగడకు ప్రేమమార్గాన్ని చాటిన క్రీస్తు జన్మదిన వేడుకలు జరుపు కోవ డం ఆనందదాయ కం గా వుందని ఎఇ య ల్సి పాస్టర్ రెవ రంజిత్ కుమార్ అన్నారు. పరి శుద్ధాత్మ గాస్పెల్ మిని స్ట్రీస్ బ్రదర్ చినబాబు తన కుటుంబ సభ్యుల కు జరిగిన అద్భుత కా ర్యక్రమాలను సాక్ష్యం గా వివరించారు.ప లు వురు పాస్టర్లు ,ముఖ్య అతిధులు ఈకార్యక్ర మం లో పాల్గొని నిన్ను వలెనీపొరుగు వారిని ప్రేమించాలని సూచిం చారు.క్రైస్తవ్యం లో దయాగుణం ఇమిడి ఉందన్నారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించా రు.ఈకార్యక్రమంలో సేక్రేడ్ హార్ట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ జాన్ ,సిస్టర్స్ విద్యుత్ శాఖ అధికారులుఈఈ హరిబాబు, డిఈ రామయ్య. ఎఈ రాంబాబు.రామేశ్వరనాయక్ ,.విద్యుత్ సి బ్బంది వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు పాల్గొన్నారు.

## నాన్ స్టాప్ ఎంటర్టైన్మెంట్ తో జీ తెలుగు ఫంటాస్టిక్ అవార్డ్స్ 2022 తో వీడ్కోలు




విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 22: – ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో అత్యధిక రేటింగ్ పొందిన జీఈసీ ఛానెల్ జీ తెలుగు . ప్రతీ ఏడాదిలానే ఈ 2022 లో కూడా అద్భుతమైన కార్యక్రమాలతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది . ఈ ఏడాదికి గుడ్బై పలుకుతున్న వేళ మరింత వినోదాన్ని అందించాలనే ఉద్దేశంతో జీ తెలుగు ఫంటాస్టిక్ అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించింది . డిసెంబర్ 25 , ఆదివారం , సాయంత్రం 6 గంటలకు మొట్టమొదటిసారిగా ఫంటాస్టిక్ అవార్డులను అందించడం ద్వారా ఈ క్రిస్మస్ రోజున ప్రేక్షకుల్ని ఆకట్టుకోవడానికి సిద్ధంగా ఉంది జీ తెలుగు . చాలా పాపులర్ అయినటువంటి జీ తెలుగు జోడిలు కూడా మంత్రముగ్ధులను చేసే పర్ఫార్మెన్స్ తో అందరి హృదయాలను గెల్చుకుంటారు . ఇక మాస్ సాంగ్స్ సీజ్లింగ్ యాక్ట్ తప్పకుండా మీమ్మల్ని ఆకట్టుకుంటుంది . సీరియల్ నటుల ప్రత్యేక స్కిట్లు , సూపర్ స్టార్ కృష్ణకు తన పాటలతో అకుల్ బాలాజీ అర్పించిన ఘన నివాళిని ఈ కార్యక్రమంలో ఉన్నాయి . ఇక ఫైనల్గా ఆర్టిస్టులందరూ క్రిస్మస్ పండుగను మరియు కొత్త సంవత్సరాన్ని కేక్ కటింగ్తో జరుపుకున్నారు . ఆనందకరమైన రాత్రి మంచి బ్యాంగ్ తో ముగిసింది .

## ఘనంగా పివి రావు వర్ధంతి



పెనమలూరు ప్రజాపాలన ప్రతినిధి :మాలమహానాడు వ్యవస్థాపకులు పోతులూరి విశ్వేశ్వరరావు (పివి రావు) 17 వ వర్ధంతిని పురస్కరించుకొని సంఘం ఆధ్వర్యంలో గురువారం కంకిపాడు స్థానిక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో సంఘం ఉమ్మడి కృష్ణ జిల్లా అధ్యక్షుడు గోగులమూడి రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బావాజాలాలతో దళిత ఉద్యమాన్ని ఊరూరా విస్తరింపచేసినయోధుడు పీవీ రావు అని ఆయన ఐఏఎస్ ఉద్యోగాన్ని వదులుకొని ఎస్సీ కులాల మధ్య పెరుగుతున్న అంతరాయాలను పారద్రోలడానికి ఉదయించిన పొద్దు పివి రావు అని తూర్పు గోదావరి జిల్లా అమలాపురం మండలం దేవగుప్తం గ్రామంలో 1949 మే 10న జన్మించిన పివి రావు ఒక సాధారణ కుటుంబంలో జన్మించి ఎంతో కష్టపడి ఐ ఎ ఎస్ పాసయ్యారు అని, డిసెంబర్ 22 2005 న పివి రావు గారు గుండెపోటుతో మరణించారు అని ఆయన గొప్పదనం గూర్చి తెలియజేస్తూ నేటి తరం నాయకులకు ఆయన ఒక ఆదర్శం అని ఆయన అడుగు జాడల్లో తామంతా నడుస్తూ సామాజిక న్యాయం కోసం కృషి చేస్తామని పివి రావు గారి ఆశయ సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తామని రాజు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్రే చిట్టి బాబు.గన్నవరం నియోజకవర్గ అధ్యక్షులు సరిహద్దు అంతోని.మాలమహానాడు జిల్లా నాయకులు మువ్వ సుబ్రహ్మణ్యం.దర్శి శ్రీనివాస్ గాంధీ. నియోజకవర్గ కార్యదర్శి గోవాడ బెర్నాడ్ షా. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తాసిల్దార్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుక



నగరికల్లు ప్రజాపాలన ప్రతినిధి(డిసెంబర్22): పల్నాడు జిల్లా,నగరికల్లు స్థానిక తహశీల్దారు వారి కార్యాలయము నందు సెమి క్రిస్ మస్ వేడుకలు ఘనముగా జరిగాయి.ఈ సందర్భంగా శ్రీయుత తహశీల్దారు నకరికల్లు వారు కేక్ కట్ చేసి మండలములోని అందరు గ్రామ రెవిన్యూ అధికారులకు క్రిస్ మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలములోని రెవిన్యూ ఉద్యోగులు అందరు బాగా పనిచేసి డిపార్ట్ మెంట్ కు మంచి పేరు తీసుకొని రావాలని, ఆకాంక్షించారు.ఈ కార్యక్రమములో మండల గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం అద్యక్షులు కే.రమణ రెడ్డి గారు మరియు ఉపాధ్యక్షులు చింతిరాల యువరాజ్ గారు సలహాదారు పెమ్మసాని వెంకట కోటేశ్వరరావు గారు,కోశాధికారి భువనగిరి నాగలక్ష్మి గారు మరియు కార్యాలయ సిబ్బంది అందరు పాల్గొన్నారు.

## వాళ్లతో నాకంత చనువు ఉంది: రవితేజ



మాస్ మహారాజా రవితేజ తాజా చిత్రం 'ధమాకా' రేపు థియేటర్లలో సందడి చేయనుంది. రవితేజ మార్క్ తో ఫుల్ అండ్ మాస్ ఎంటర్టైన్మెంట్ తో 'ధమాకా'ను దర్శకుడు త్రినాథ నక్కిన తెరకెక్కించాడు. ధమకా ట్రైలర్ చూస్తేనే ప్రేక్షకులకు ఈ విషయం అర్ధమవుతోంది. ఇటీవల ప్రీ రిలీజ్ ను గ్రాండ్ గా జరుపుకున్న ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్టు అవుతుందని రవితేజ కాన్ఫిడెంట్ గా ఉన్నారు.ధమాకా రేపు థియేటర్లలో సందడి చేయనున్న నేపథ్యంలో మూవీ మేకర్స్ అదిరిపోయే ప్రమోషన్స్ చేస్తున్నారు. హీరో రవితేజ తనతో పని చేసిన ముగ్గురు దర్శకులతో కలిసి ఓ ఇంటర్వ్యూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరి మధ్య 'ధమకా' ముచ్చట్లతో పాటు పలు ఆసక్తికరమైన విషయాలు చర్చకు వచ్చాయి. దీనిపై అభిమానులు సోషల్ మీడియాలో తమదైన శైలిలో చర్చించుకుంటున్నారు.దర్శకుడు బాబీ రవితేజతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురయ్యారు. రవితేజ తనపై ఎంతో నమ్మకంతో దర్శకుడిగా మొదటి అవకాశం ఇచ్చారని తెలిపారు. ఆయన రుణం జీవితాంతం తీర్చుకోలేనిదని వాపోయాడు. ఆయనే తనకు ఇండస్ట్రీలో పెద్ద సపోర్టు అంటూ బాబీ వ్యాఖ్యానించాడు.డైరెక్టర్ గోపీచంద్ మలినేని మాట్లాడుతూ తాను రవితేజకు సోదరుడని ప్రజలు తికమక పడేవారని గుర్తు చేశారు.

## ఆమె కెరీర్ 'ధమాకా' పై ఆధారపడి ఉంది



పెళ్లి సందడి సినిమా తో హీరోయిన్ గా తెలుగు సినిమా పరిశ్రమ లో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ శ్రీలీలా. ఈ అమ్మడు హీరోయిన్ గా చేసిన మొదటి సినిమా డిజాస్టర్ అయినా కూడా అదృష్టం కొద్ది వరుసగా ఆఫర్లు వస్తున్నాయి. ఈ ముద్దుగుమ్మ ఈ వారం రవితేజ తో కలిసి నటించిన ధమాకా సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో రూపొందిన ధమాకా సినిమా పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమా ఉంటుంది అంటూ అభిమానులు చాలా నమ్మకంగా చెబుతున్నారు. ధమాకా సినిమా యొక్క ఫలితంపై చిత్ర యూనిట్ సభ్యులు చాలా పాజిటివ్ గా ఉన్నారు.రవితేజ గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ సినిమా ఖచ్చితంగా విజయం సాధిస్తుందనే నమ్మకంతో తెగ ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడు.గతంలో ఎప్పుడూ లేని విధంగా రవితేజ ఈ సినిమా కు ప్రమోషన్ చేస్తుంటేనే కచ్చితంగా సక్సెస్ గ్యారెంటీ అనే నమ్మకం వ్యక్తం అవుతోంది.ధమాకా సినిమా లో శ్రీలీలా యొక్క డాన్స్ మరియు నటన కచ్చితంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని రవితేజ పలు ఇంటర్వ్యూల్లో చెబుతున్నాడు. అన్ని వర్గాల వారిని ఆకట్టుకునే విధంగా ఆమె నటన ఉంటుందని రవితేజ పేర్కొన్నాడు.రవితేజ తో పాటు శ్రీలీలాకు కూడా ఈ సినిమా సక్సెస్ అనేది చాలా అవసరం. అందుకే ఈ సినిమా కచ్చితంగా భారీ విజయాన్ని సొంతం చేసుకుంటే శ్రీలీలా టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా వరుసగా ఆఫర్లు దక్కించుకుంటూ దూసుకు పోయే అవకాశాలు ఉన్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల వారి టాక్. ధమాకా సినిమా సక్సెస్ అయితే శ్రీలీలా పారితోషికం కూడా భారీగా పెరిగే అవకాశం ఉంది.

# జనవరిలో టాలీవుడ్ డబుల్ ధమాకా ట్రీట్



2023 జనవరిలో వినోదపరిశ్రమ ప్రత్యేక శోభను సంతరించుకోనుంది. ఓవైపు థియేటర్ల ముందు కిటకిట... మరోవైపు స్టూడియోల్లో పూజా కార్యక్రమాలతో రంగుల వైభవం అభిమానుల కళ్లెదుట ప్రత్యక్షం కానున్నాయి. ఈ సంక్రాంతి బరిలో చిరంజీవి- బాలకృష్ణ సినిమాలు (వాల్తేరు వీరయ్య వర్సెస్ వీర సింహారెడ్డి) నువ్వా నేనా? అంటూ పోటీపడబోతుంటే.. ఇతర స్టార్ హీరోల సినిమాలు సంక్రాంతి క్యూలో ఉన్నాయి. ముఖ్యంగా తమిళ అనువాద చిత్రం వారసుడుతో దళపతి విజయ్ మన హీరోలకు పోటీగా దిగుతున్నాడు.ఇంతలోనే బ్యాక్ టు బ్యాక్ పూజా కార్యక్రమాలకు సంక్రాంతి మంథ్ ఆధారంగా నిలవబోతోంది. 2023 జనవరి ప్రారంభం నుంచి పవన్ కళ్యాణ్ సుజీత్- హరీష్ శంకర్ ల సినిమాలతో బిజీ కానున్నారు. ఇవి రెండూ సైమల్టేనియస్ గా పట్టాలెక్కుతాయని అవసరం మేర పవన్ ఇరువురికి తన కాల్షీట్లను అడ్జెస్ట్ చేయనున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదే నెల రెండో వారంలో త్రివిక్రమ్ తో మహేష్ ఎస్ఎస్ఎంబి 28 రెగ్యులర్ చిత్రీకరణను ప్రారంభించనున్నారు.సంక్రాంతి సీజన్ తర్వాత అల్లు అర్జున్ 'పుష్ప 2' షూటింగ్ ను తిరిగి ప్రారంభించాలని భావిస్తున్నారు. జనవరిలోనే ఏదో ఒక సమయంలో కొరటాల శివతో ఎన్టీఆర్ 30ని ప్రారంభించనున్నారు.ఇలా వరుస లాంచ్ లతో జనవరి కిటకిటలాడబోతోంది. తమ అభిమాన తారల సినిమాల లాంచింగ్ వేడుకల్లో సందడి చేసేందుకు కొందరు వీరాభిమానులు ప్రిపరేషన్ లో ఉంటారన్నది తెలిసిందే. ఇప్పటికే ఏ స్టూడియోలో ఏ స్టార్ హీరో సినిమా ప్రారంభం కానుంది అన్నదానిపై జాబితా ప్రిపేర్ చేస్తున్నారు.రిలీజ్ లు ఓపెనింగులతో జనవరి కళకళలాడితే ఆ తర్వాత కూడా ఈ సందడి తగ్గే ఛాన్స్ లేదని చెబుతున్నారు. కొత్త సంవత్సరం మొదటి త్రైమాసికం టాలీవుడ్ సూపర్ స్టార్ లు పవన్ కళ్యాణ్ -మహేష్ బాబు- జూనియర్ ఎన్టీఆర్-అల్లు అర్జున్ - రామ్ చరణ్ సహా పలువురు హీరోలు పూర్తి బిజీగా ఉండనున్నారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఇప్పటికే వరుస చిత్రాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇక డిసెంబర్ 31 .. సంక్రాంతి సీజన్ లో ప్రభాస్ సినిమాల నుంచి వరుస గ్లింప్స్ రిలీజవుతాయని కూడా అభిమానులు ఆసక్తిగా వేచి చూస్తున్నారు. మొత్తానికి టాలీవుడ్ స్టార్ లంతా జనవరిలో బిజీబిజీగా మారుతున్నారు.

ఇది వారి అభిమానులకు ఆసక్తి కలిగించే విషయం. అలాగే వచ్చే ఏడాది ప్రథమార్థంలో బాక్సాఫీస్ లు బద్దలు కొట్టే భారీ చిత్రాలు రిలీజవుతుండడం కూడా అభిమానులకు స్పెషల్ ట్రీట్ గా పరిగణించాలి. 2023లో డార్లింగ్ ప్రభాస్ నటిస్తున్న రెండు భారీ చిత్రాలు విడుదల కానున్న సంగతి తెలిసిందే.

## కనెక్ట్ కోసం ప్రమోషన్స్ అదిరేలా చేస్తున్న నయనతార..!



లేడీ సూపర్ స్టార్ గా నయనతార అభిమానులతో కీర్తింపబడుతోంది. స్టార్ హీరోలకు ఏమాత్రం తీసిపోని స్టార్ డమ్ ను సొంతం చేసుకున్న నయనతారకు దక్షిణాదిలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. సినిమా ఇండస్ట్రీకి నయనతార వచ్చి ఎన్నో ఏళ్లు గడుస్తున్నా ఆమె మాత్రం సినిమా ప్రమోషన్స్ పెద్దగా హాజరు కాదనే అపవాదు ఉంది.సినిమా చేసే సమయంలోనే నయనతార అలాంటి అగ్రిమెంట్స్ చేసుకుంటుంది. అది ఆమె వ్యక్తిగత విషయమైనప్పటికీ తన సినిమాను తానే ప్రమోట్ చేయకపోతే ఎలా అనే కామెంట్స్ విన్పించేవి. అయినప్పటికీ నయనతార వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా తన పనేంటో తాను చేసుకొని వెళ్లిపోయింది.నయనతార తన కెరీర్లో మొత్తం సినిమా ప్రమోషన్స్ లో పాల్గొన్న సందర్భాలు చాలా అరుదుగా ఉన్నాయి. అప్పుడెప్పుడో 'శ్రీరామరాజ్యం' సినిమా కోసం ఆమె ప్రమోషన్స్ చేపట్టారు. ఆ తర్వాత మళ్లీ బయటికి వచ్చి తన సినిమాలను ప్రమోట్ చేసిన సందర్భాల్లేవు. అయితే పెళ్లి తర్వాత నయనతార ప్రమోషన్స్ విషయంలో మనసు మార్చుకున్నట్లు కన్పిస్తోంది.కరోనా తర్వాత సినిమా ఇండస్ట్రీ కుదేలై పోయింది. ఈ క్రమంలో అభిమానులను థియేటర్లకు రప్పించాలని హీరో హీరోయిన్లు తప్పనిసరిగా ప్రమోషన్స్ చేయాల్సి వస్తోంది. దీనిని నయనతార గుర్తించినందునే తాజాగా సినిమా ప్రమోషన్స్ లో పాల్గొంటుందనే టాక్ వినిపిస్తోంది. దీనికితోడు 'కనెక్ట్' సినిమాకు ఆమె భర్త విఘ్నేశ్ డైరెక్టర్ గా ఉండగా నయన్ నిర్మాతగా వ్యవహరిస్తోంది.ఈ రెండు కారణాలు కూడా 'కనెక్ట్' సినిమాను ఆమె ప్రమోట్ చేసేలా చేస్తోంది. ఈ నేపథ్యంలోనే నయనతార గతంలో ఎన్నడూ లేని విధంగా తన సినిమా ఫస్ట్ డే ఫస్ట్ షోను ఫ్యాన్స్ తో తిలకించేందుకు రెడీ అయింది. నేడు చెన్నైలోని ఓ థియేటర్లో నయనతార అభిమానులతో కలిసి సినిమా చూడనుండటంతో ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. కాగా కనెక్ట్ సినిమా హర్రర్ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్ లో రాబోతుంది. లాక్ డౌన్ లో తన కుమార్తె ప్రవర్తన లో భయాంకరమైన మార్పులు రావడాన్ని తల్లి గమనిస్తోంది. ఈ క్రమంలోనే భూత వైద్యుడిని సహాయం కోరుకుంది. ఆ తర్వాత సస్పెన్స్ థ్రిల్లర్ గా కథ ముందుకు నడువనుందని తెలుస్తోంది. ఈ సినిమా తమిళంతో పాటు తెలుగు హిందీ భాషల్లో విడుదలవుతుంది.

## సీక్వెల్స్ కోసం కంటెంట్ దాచేసిన కామెరూన్



జేమ్స్ కామెరూన్ తెరకెక్కించిన అవతార్ సృష్టించినంత సంచలనం సీక్వెల్ తో సాధ్యం కాలేదని విశ్లేషణలు సాగుతున్నాయి. కోవిడ్ 19 పర్యవసానం ఈ సినిమాపై తీవ్ర ప్రభావం చూపిందని .. ఈ మూవీ రిలీజ్ సమయంలో చైనా- అమెరికా లాటి చోట్ల కరోనా తిరిగి విజృంభిస్తుండడం వంటి కారణాలు వసూళ్లలో బిగ్ డ్రాప్ కి కారణమని విశ్లేషిస్తున్నారు. అవతార్ 2 మొదటి వారాంతంలో ప్రపంచవ్యాప్తంగా 430 మిలియన్ల డాలర్ల కలెక్షన్లను నమోదు చేయగా.. తొలి వారంలోనే వసూళ్లలో డ్రాప్స్ కనిపించడం నిరాశపరుస్తోందని విశ్లేషిస్తున్నారు.అవతార్ 2 అద్భుత సాంకేతికతతో తెరకెక్కిన డాక్యు సినిమా అంటూ ఇప్పటికే కొందరు విమర్శించారు. కానీ జేమ్స్ కామెరూన్ మార్క్ విజువల్స్ కట్టి పడేస్తాయని ప్రశంసించారు. అవతార్ 2 ద్వితీయార్థం నిజంగానే ఒక విజువల్ ఫీస్ట్ అన్న ప్రశంసలు దక్కాయంటే జేమ్స్ కామెరూన్ ని ఈ సీక్వెల్ ని ఎవరూ తక్కువ అంచనా వేయలేదు.ఇక అవతార్ 2 కి కొన్ని మైనస్ లు ఉన్నాయని కూడా ఒక సెక్షన్ మీడియా విశ్లేషిస్తోంది. అవతార్ 2 ని డాల్బీ అట్మాస్ లో వీక్షిస్తే ఆ అనుభూతి వేరు. కానీ 2015లో అవతార్ స్వరకర్త గ్రేట్ ట్యాలెంట్ జేమ్స్ హార్నర్ మరణంతో ఈ మూవీకి పలువురు ఇతర సంగీత దర్శకులు పని చేసారు. ఇది సినిమాకి మైనస్ గా మారింది.ఇక అవతార్ 2లో ఇంకా ఏం లోపాలు ఉన్నాయి అని విశ్లేషిస్తే..అద్భుతమైన విజువల్స్ తప్ప అవతార్ 2 కథాంశంలో పెద్దగా ట్విస్ట్ లు ఏమీ లేకపోవడం నిరాశను కలిగిస్తుంది. మొదటి భాగంలో ఆకాశ విహంగాల్లాంటి పక్షులను మచ్చిక చేసుకోవడం లేదా జేక్ సుల్లీ టోరుక్ మచ్టోగా మారడం మూవీలో షాకింగ్ ట్విస్ట్. కానీ అవతార్ 2లో అలాంటి ట్విస్టులేవీ లేవు. తులువాన్ వేల్ కుటుంబం నుండి బహిష్కరించబడిన పయకన్ అనే ఒకే రెక్క ఉన్న పెద్ద తిమింగలంతో జేక్ చిన్న కొడుకు కలిసిపోవడం అనే ట్విస్టు చూడగానే.. అతను దానిని మచ్చిక చేసుకుంటాడని .. చివరికి అది సముద్ర ప్రజలను అడవిని కాపాడుతుందని అంతా అర్థం చేసుకుంటారు.

# నటుడి పాత్రలో నటి..ఇదెలా సాధ్యం!

నటుడి పాత్రలో నటి ప్రవేశించిడం సాధ్యమేనా? మేల్ కోసం రాసి పాత్రలో ఫీమేల్ నటి వస్తే ఆ పాత్ర పరిపూర్ణమేనా? అంతటి సమర్థులు మన పరిశ్రమల్లో ఉన్నారా? అంటే అవుననే అంటున్నాడు ఓ దర్శకుడు. బాలీవుడ్ డైరెక్టర్ విశాల్ భరద్వాజ్ తనయుడు ఆస్మాన్ భరద్వాజ్ కుత్తే అనే థ్రిల్లర్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో నసీరుద్దీన్ షా...అర్జున్ కపూర్ ..కొంకణ్ సేన్..రాధికా మదన్ లు కీలక పాత్రలు పోషిస్తున్నారు.ఇప్పటికే ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ అయి ఆద్యంతం ఆకట్టుకుంది. అయితే ఈసినిమాలో ఓ బలమైన మేల్ పాత్ర ఒకటుందిట. ఆపాత్రని ఎంతో ప్రత్యేకంగా దర్శకుడు రాసాడుట. ఓ పేరున్న నటుడు పోషిస్తే పాత్ర హైలైట్ అవుతుందని ఆ దిశగా ప్రయత్నాలు చేసారుట. కానీ దర్శకుడికి అలాంటి నటుడు ఎవరూ తారస పడకపోవడంతో ఆ బాధ్యతలు టుబుకి అప్పగించినట్లు తెలుస్తోంది.ఓ ఈవెంట్లో ఈ విషయాన్ని టుబ్ రివీల్ చేయడంతోనే విషయం బయటకు వచ్చింది. విశాల్ సర్ గత సినిమాలకంటే భిన్నమైసన సినిమా కుత్తే. ఆస్మాన్ చాలా కొత్తగా కథని సిద్దం చేసారు. ఇలాంటి పాత్ర పోషించడం తొలిసారి. వాస్తవానికి ఈ పాత్రను మగ నటుడి కోసం రాసారు. కానీ అందులోకి నేను వచ్చాను. నేను ఎలా వచ్చాను అన్నది ఇప్పటికి నాకు బ్లాక్ గానే అనిపిస్తుంది.కానీ ఆ పాత్ర చాలా పవర్ ఫుల్ గా..ఛాలెంజింగ్ గా ఉంటుంది. చాలా కొత్తగానూ కనిపిస్తుంది. ఇలాంటి పాత్రలు చాలా అరుదుగా వుడతాయి. వాటిలో నటించాలంటే లక్ కూడా కలిసి రావాలి. అది నాకు ఈ సినిమా ద్వారా కలిసొచ్చింది అనిపించింది అని తెలిపింది. అయితే ఈ పాత్రలోకి టబు వచ్చే సరికి కొన్నిరకాల మార్పులు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం టబు లేటు వయసులో యువ నాయికలో చెలరేగుతోన్న సంగతి తెలిసిందే. బాలీవుడ్ హాట్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకుంటుంది. సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ సెగలు పుట్టిస్తుంది. మరి తాజా పాత్రతో ఎలాంటి సంచలనాలకు తెర తీస్తుందో చూడాలి.





"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com